జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 4 సంచిక 241 | హైదరాబాద్, జూన్ 20 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# రాష్ట్రంలో లాక్‌డౌన్ పూర్తిగా ఎత్తివేత

## జులై 1నుండి విద్యాసంస్థలు ప్రారంభం



హైదరాబాద్,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో లాక్ డౌన్‌ను పూర్తిగా ఎత్తేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కరోనా కేసుల సంఖ్య, పాజిటివిటీ శాతం గణనీయంగా తగ్గిందని, కరోనా పూర్తి నియంత్రణలోకి వచ్చిందని ప్రభుత్వానికి నివేదికలు అందాయి. వైద్యశాఖ అధికారులు అందించిన నివేదికలను పరిశీలించిన కేబినెట్.. ఈ మేరకు లాక్ డౌన్‌ను ఎత్తివేయాలని నిర్ణయం తీసుకుంది. లాక్ డౌన్ సందర్భంగా విధించిన అన్ని రకాల నిబంధనలను పూర్తిస్థాయిలో ఎత్తివేయాలని అన్ని శాఖల అధికారులను కేబినెట్ ఆదేశించింది. కేబినెట్ తాజా నిర్ణయాలు ఆదివారం నుంచి అమల్లోకి రానున్నాయి. దేశవ్యాప్తంగానే కాకుండా, పక్కరాష్ట్రాల్లో కూడా కరోనా నియంత్రణలోకి వస్తున్న విషయాన్ని కేబినెట్ పరిశీలించింది. తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలకంటే వేగంగా కరోనా నియంత్రణలోకి వచ్చిందని అధికారులందించిన నివేదికల ఆధారంగా కేబినెట్ నిర్ధారించింది. ఈ మేరకు జూన్ 19 వరకు అమల్లో వున్న లాక్‌డౌన్‌ను రేపటి నుంచి (జూన్ 20 నుంచి) సంపూర్ణంగా ఎత్తివేయాలని కేబినెట్ నిర్ణయించింది. కాగా, అన్ని కేటగిరీల విద్యా సంస్థలను, పూర్తి స్థాయి సన్నద్ధతతో, జూలై 1 నుంచి ప్రారంభించాలని కేబినెట్ విద్యాశాఖను ఆదేశించింది. ప్రజా జీవనం, సామాన్యుల బతుకు దెరువు దెబ్బతినొద్దనే ముఖ్య ఉద్దేశంతో, రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయానికి ప్రజల సహకారం కావాలని కేబినెట్ కోరింది. లాక్ డౌన్ ఎత్తివేసినంత మాత్రాన కరోనా విషయంలో నిర్లక్ష్యం తగదని, తప్పని సరిగా మాస్క్ ధరించడం, భౌతిక దూరాన్ని పాటించడం, శానిటైజర్ ఉపయోగించడం.. తదితర కరోనా స్వీయ నియంత్రణ విధానాలను విధిగా పాటించాలని, అందుకు సంబంధించి ప్రభుత్వ నిబంధనలను అనుసరించాలని కేబినెట్ స్పష్టం చేసింది. కరోనా పూర్తిస్థాయిలో నియంత్రణకు., ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్ర ప్రజలను కేబినెట్ కోరింది. కరోనా కేసులు విజృంభించడంతో తొలుత మే 14 నుంచి 20 వరకు లాక్‌డౌన్ ప్రకటించారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు నాలుగు గంటల పాటు లాక్‌డౌన్ సడలింపు ఇవ్వగా... ఆ తర్వాత మే 21 నుంచి 31 వరకు మరోసారి లాక్‌డౌన్ పొడిగించారు. అయితే ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సడలింపు ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. అయితే జూన్‌లో మరోసారి లాక్‌డౌన్ పొడిగింపుపై నిర్ణయం తీసుకుంది. (మిగతా 2లో..)



## దేశంలో విరుచుకుపడనున్న థర్డ్‌వేవ్: ఎయిమ్స్ చీఫ్

న్యూఢిల్లీ,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో కరోనా సెకండ్ వేవ్ ఇప్పుడిప్పుడే తగ్గుముఖం పడుతున్నది. మొదటి వేవ్‌తో పోల్చితే రెండో వేవ్ తీవ్ర ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో భారత్‌లో థర్డ్‌వేవ్ వ్యాపించడం అనివార్యమని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రణ్‌దీప్ గులేరియా అభిప్రాయపడ్డారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 6 నుంచి 8 వారాల్లో కొవిడ్ మూడో వేవ్ విరుచుకుపడే అవకాశం ఉందని చెప్పారు. అన్‌లాక్ కారణంగా ప్రజలు కొవిడ్ నిబంధనలు పాటించడం లేదని, దాంతో వైరస్ రూపాంతరం చెందుతూ ఉంటుందని ఆయన తెలిపారు. కొవిడ్ హాట్‌స్పాట్లలో తగిన నిఘా ఉంచడం అవసరమని చెప్పారు. దేశంలో ఉన్న జనాభాకు టీకాలు అందించడం, కొవిషీల్డ్ వ్యాక్సిన్ డోస్‌కు, డోస్‌కు మధ్య అంతరం తగ్గించడం సవాల్‌గా మారిందని ఆయన పేర్కొన్నారు. కరోనా మొదటి, రెండో వేవ్‌ల నుంచి ఏం నేర్చుకున్నామో గుర్తు చేసుకోవాలన్నారు. కానీ, పలు రాష్ట్రాలు అన్‌లాక్ చేయడంతో జనం కనీస కొవిడ్ నిబంధనలు కూడా పాటించడం లేదని వాపోయారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మళ్లీ పాజిటివ్ కేసులు పెరుగడం ఖాయమని డాక్టర్ రణ్‌దీప్ గులేరియా హెచ్చరించారు.



## చరిత్ర నిర్మాతలు ప్రజలే: ఈటల రాజేందర్

కరీంనగర్,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: చరిత్ర నిర్మాతలు ప్రజలేనని, వ్యక్తులు కాదని మాజీ మంత్రి, బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం, ఆత్మ గౌరవం ప్రశ్నార్థకంగా మారాయని ఈటల పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు బంద్ చేయడానికి మీ తాత జాగీరు కాదని పరోక్షంగా ప్రభుత్వాన్ని ఈటల విమర్శించారు. హుజురాబాద్‌లో కాషాయ జెండా ఎగురబోతోందని ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాబలం ముందు ఏదీ నిలబడదన్నారు. (మిగతా 2లో..)

# స్విస్ బ్యాంకుల్లో 20 వేల కోట్ల నల్లధనం

## ఖండించిన కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ



న్యూఢిల్లీ,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: స్విస్ బ్యాంకుల్లో భారతీయులు దాచిన నల్లధనం గత ఏడాది సుమారు 20 వేల కోట్లకు పెరిగినట్లు వచ్చిన వార్తలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఖండించింది. భారతీయులు స్విస్ బ్యాంకుల్లో గత 13 ఏళ్లతో పోలిస్తే రికార్డు స్థాయిలో డిపాజిట్లు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలను కూడా కేంద్రం ఖండించింది. 2019లో 6625 కోట్లుగా ఉన్న భారతీయుల నిధులు.. గత ఏడాది అమాంతంగా 20 వేల కోట్లకు చేరినట్లు ఓ మీడియా కథనం పేర్కొన్నది. ఆ వార్తను కేంద్ర ఆర్థిక మంత్రి కార్యాలయం ఖండించింది. స్విస్ నేషనల్ బ్యాంక్‌కు వివిధ స్విస్ బ్యాంకులు సమర్పించిన మొత్తం ఫిగర్‌ను తప్పుగా చిత్రీకరించినట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. అది కేవలం స్విట్జర్లాండ్‌లో దాచుకున్న భారతీయుల సొమ్ము కాదు అన్నది. 2019 నుంచి స్విస్ బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గినట్లు కేంద్ర ఆర్థిక శాఖ చెప్పింది. అయితే స్విస్ బ్యాంకుల నుంచి భారతీయ కస్టమర్ల వివరాలను సేకరిస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యాలయం పేర్కొన్నది. డిపాజిట్లు సగం తగ్గినట్లు చెప్పిన ప్రభుత్వం.. ఎంత అమౌంట్ అన్న విషయాన్ని స్పష్టం చేయలేదు.

# దేశ భద్రతలో కీలకంగా వాయుసేన



హైదరాబాద్,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: దేశ భద్రతలో వాయుసేన కీలకంగా వ్యవహరిస్తుందని ఎయిర్ ఛీఫ్ మార్షల్ రాకేశ్ కుమార్ సింగ్ బదౌరియా తెలిపారు. దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకామడమీలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ జరిగింది. వైమానిక దళంలో 161 మంది, నేవీలో ఆరుగురు, కోస్ట్‌గార్డ్‌లో ఐదుగురు కెడెట్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. పాసింగ్ ఔట్ పరేడ్‌లో పాల్గొన్న శిక్షణ పూర్తి చేసుకున్న కెడెట్లు పాల్గొన్నారు. పరేడ్‌ను చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ ఆర్‌కేఎస్ భదౌరియా సమీక్షించారు. ఈ సందర్భంగా కెడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న ఫ్లయింగ్, నావిగేషన్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి వింగ్స్, బ్రెవ్‌ట్స్ ప్రదానం చేశారు. అనంతరం భదౌరియా మాట్లాడుతూ (మిగతా 2లో..)

# పరిపాలనా సౌలభ్యం కోసమే సమీకృత జిల్లా కార్యాలయాలు



సిద్దిపేట,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసమే సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాల నిర్మాణం చేపట్టామని ఆర్థిక మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. సిద్దిపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రారంభ ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటుతో ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరిగిందన్నారు. 70 ఏండ్లలో జరగని అభివృద్ధిని ఏడేండ్లలో చేసి చూపించామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని అన్ని కొత్త జిల్లాల్లో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజల చెంతకే పాలన తెచ్చేలా, పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలతో పాటు కొత్త డివిజన్‌లు, మండలాలు, మున్సిపాలిటీలు ఏర్పాటు చేశామని మంత్రి స్పష్టం చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సీఎం కేసీఆర్ పర్యటన ఉంటుందని హరీష్ రావు పేర్కొన్నారు. ఉ. 11 గంటలకు సిద్దిపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం సిద్దిపేట శివారులో నిర్మించిన పోలీసు కమిషనరేట్ కార్యాలయం, ఆ వెంటనే సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంను కేసీఆర్ ప్రారంభించనున్నారు. అక్కడి కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం సమావేశం కానున్నారు.

## వరంగల్ రూరల్ జిల్లా పేరు మార్చే అవకాశం:ఎర్రబెల్లి



వరంగల్,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: వరంగల్‌లో సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రికి ఈనెల 21న సీఎం కేసీఆర్ భూమి పూజ చేయనున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెల్లడించారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి భూమిపూజ అనంతరం కేసీఆర్ కాళోజీ హెల్త్ వర్సిటీ, కొత్త కలెక్టరేట్ ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నారని పేర్కొన్నారు. వరంగల్ రూరల్ జిల్లా పేరును హన్మకొండగా మార్చే అవకాశం ఉందని ఎర్రబెల్లి పేర్కొన్నారు. కరోనా సమయంలోనూ ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశారన్నారు. వ్యాక్సిన్ విషయంలో కేంద్రం నిర్లక్ష్యం చేసిందన్నారు. 30 అంతస్థులతో ఎంజీఎం ఆస్పత్రిని నిర్మిస్తామని మంత్రి ఎర్రబెల్లి వెల్లడించారు.

## కేసీఆర్‌ను జైలుకు పంపుతాం: బండి సంజయ్



కరీంనగర్,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: సీఎం కేసీఆర్‌ను జైలుకు పంపుతామని బీజేపీ నేత బండి సంజయ్ హెచ్చరించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వరంగల్ సెంట్రల్ జైలును కూల్చుతారని, చంచల్‌గూడ జైలును కూల్చేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు జైలు అంటే భయం.. అందుకే కూల్చేస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌ను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా చేశారని బండి సంజయ్ దుయ్యబట్టారు. డబల్ బెడ్‌రూమ్‌లకు, దళితులకు మూడెకరాలకు దొరకని భూములు.. అమ్ముకోవడానికి దొరుకుతాయా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు, మంత్రుల అవినీతి చిట్టా తీశామని, సీఎం తలకిందులుగా నిలబడినా హుజురాబాద్‌లో గెలవలేరని బండి సంజయ్ జోస్యం చెప్పారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఉపసంహరించుకోవాలి:వామపక్షాల నిరసన

బెల్లంపల్లి జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి :: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు ఉపసంహరించుకోవాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారం నాడు నిరసన తెలుపుతూ స్థానిక ఆర్డీవో కార్యాలయంలో విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో పెట్రోల్ ధరలు నిత్యవసర వస్తువుల ధరలను కరోనా వ్యాధిని అదుపు చేయలేక వైఫల్యం చెందాయని రైతాంగ సమస్యలు, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, రాష్ట్ర ప్రభుత్వ భూముల అమ్మకం మరియు ప్రైవేటీకరణ చేయడానికి చేస్తున్న విధానాలను ఉపసంహరించుకోవాలని అన్నారు, దేశంలో రాష్ట్రంలో కరోనా నేపథ్యంలో ఆదుకోవల్సిన ప్రభుత్వాలు ఆదుకోకపోగా ప్రైవేటీకరణ విధానాలను తీవ్రతరం చేస్తున్నాయని, అధిక ధరలను నియంత్రించడంలో రైతు వ్యతిరేక చట్టాలనుతెచ్చి రైతాంగానికి మద్దతు ధరలు ప్రకటించకపోవడం రైతు వ్యతిరేక భావాన్ని చాటుకున్న మోడీ ప్రభుత్వం ఏ దేశంలో లేనంతగా పెట్రోల్ డీజిల్ ధరలు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజా వ్యతిరేకులుగా తయారయ్యారని అన్నారు, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే ప్రభుత్వ భూముల్ని కాపాడాల్సిన కేసీఆర్ భూములను అమ్ముకోవడానికి బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారని, కరోనా వ్యాప్తిని అరికట్టడం లోను వ్యాక్సిన్ అందించడంలోనూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వారు ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు.కరోనా, బ్లాక్ ఫంగస్,వంటి రోగాలను ఆరోగ్య శ్రీ లో చేర్చి ఎంత ఖర్చయినా ప్రభుత్వమే భరించాలని, ఉచితంగా అందరికీ సకాలంలో వ్యాక్సిన్ అందించాలని, పెంచిన పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని, రాష్ట్ర




ప్రభుత్వం ప్రభుత్వ భూములను అమ్ముకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను వెంటనే మానుకోవాలని, వ్యవసాయ రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, కరోనాతో ఉపాధి కోల్పోయిన వారికి నెలకు 7500 రూపాయలు చొప్పున నగదు పరిహారం అందించాలని, సంవత్సరం పాటు ఉచితంగా నిత్యవసర వస్తువులను సరుకులను అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ గుండా చంద్ర మాణిక్యం, ఆడెపు రాజమౌళి, రత్నం రాజన్న, లక్ష్మీనారాయణ, సిపిఎం పార్టీ ఏం రమణ, అశోక్, సి హెచ్ దాస్, ఎం సిపిఐ పార్టీ సబ్బని కృష్ణ, సబ్బని రాజేంద్ర ప్రసాద్, ఆరేపల్లి రమేష్, కొండ్ర శ్రీనివాస్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి:16 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం మెట్ పల్లి గ్రామంలో 16 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణ పనులకు శనివారం నాడు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మారుమూల గ్రామాలకు కూడా వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండాలనే నిర్ణయం మేరకు ముఖ్యమంత్రి ఆరోగ్య ఉప కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని ఈ ఆరోగ్య కేంద్రాలు నిర్మాణాలు అయితే ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వైద్యం అందుతుందని సరిపడా వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉండే విధంగా తగిన ఏర్పాట్లు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మన్ కర్రె శంకర్, బీమిని మండల తెరాస న పార్టీ అధ్యక్షుడు నిరంజన్ గుప్తా, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తెరాస నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బెస్టు అవైలబుల్ పాఠశాల పథకం ద్వారా ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి రవీందర్రెడ్డి**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జూన్ 19, ప్రజాపాలన :జిల్లాలో 2021-22 విద్యా సంవత్సరానికి గాను షెడ్యూల్డ్ కులముల విద్యార్థిని, విద్యార్థులు బెస్టు అవైలబుల్ పాఠశాల పథకం ద్వారా ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పి.రవీందర్రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 1, 5వ తరగతులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, 1వ తరగతిలో 35 సీట్లు, 5వ తరగతిలో 34 సీట్లు జిల్లాకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు మీ-సేవా ద్వారా జారీ చేయబడిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల వార్షిక ఆదాయం మించని వారు అర్హులని, మీ-సేవ పొందిన పుట్టినతేదీ ధృవీకరణ పత్రం, 1వ తరగతి కోసం తేది : 01-06-2015 నుండ 31-05-2016 మధ్య, 5వ తరగతి కోసం తేది: : 01-06-2011 నుండి 31-05-2012 మధ్య జన్మించిన వారై ఉండాలని, సంబంధిత విద్యార్థి ఆధార్కార్డు జిరాక్స్, 3 కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, గత సంవత్సరం మార్కుల జాబితా దరఖాస్తుతో జతపరిచి సమర్పించాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల వారు ఈ నెల 21వ తేదీ ఉదయం 10.30 గం?ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు ఉప సంచాలకులు, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయములో దరఖాస్తులు పొంది, పూర్తి చేసిన దరఖాస్తులను తేది : 08-07-2021 సాయంత్రం 5 గం? ల లోగా సమర్పించాలని, జూలై 14వ తేదీన లాటరీ పద్ధతిన విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బాబు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన సాక్షి రిపోర్టర్ గిరిబాబు కుటుంబ సభ్యులను భువనగిరి పార్లమెంట్ మాజీ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ పరామర్శించారు.ఆర్థిక సహాయం చేశాడు.పిల్లల చదువుల కోసం కేంద్రీయ విద్యాలయంలో గాని, గురుకుల పాఠశాలలో గాని చేర్పించుటకు తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అలాగే గిరిబాబు భార్యకు కూడా ఉద్యోగము ఇప్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రాగీరు శ్రావణ్ కుటుంబ సభ్యులను పరమార్శించారు.ఈ కార్యక్రమంలో టి ఆర్ యస్ రాష్ట్ర నాయకులు వంగాల వెంకన్న గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు దేగల పాండు, పట్టణ అధ్యక్షుడు రవీంద్ర, నాయకులు శివయ్య గౌడ్, సత్యనారాయణ,ప్రభాకర్, వెంకటరమణ,మల్లేశ్, వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

**ప్రధాన ఎన్నికల అధికారి శశాంక్ గోయల్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 19, ప్రజాపాలన :18 సం?లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శశాంక్ గోయల్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, చిరునామాల మార్పు, తొలగింపులు ఇతరత్రా ప్రక్రియ ఈ నెల 30వ తేదీ లోగా పూర్తి చేయాలని, నూతన ఓటు హక్కు కోసం వచ్చిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితాలో ఒక్కరి పేరుపై రెండు, మూడు ఓటరు కార్డులు లేకుండా పరిశీలన చేయడంతో పాటు నూతనంగా నమోదు చేసుకున్న వారిని జాబితాలో చేర్చడం జరిగిందని, ఆన్లైన్ ద్వారా ఎపిక్ కార్డులు పొందేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఆయా జిల్లాల్లో కొనసాగుతున్న ఈ.వి.ఎం. గోదాముల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎన్నికల నిధులు, ఖర్చులకు సంబంధించి పూర్తి స్థాయి నివేదికలు తయారు చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి మాట్లాడుతూ జిల్లాలో నూతన ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వాటిని ధృవీకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వేణు, శ్యామలాదేవి, ఆయా మండలాల తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను అమ్మే నిర్ణయం మానుకోవాలి

**ఎంఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ రేగుంట మహేష్ మాదిగ**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 19,(ప్రజా పాలన):రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములను అమ్మేందుకు తీసుకున్న నిర్ణయాన్ని, కమిటి ఉపసంహరించుకోవాలని మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్పి) పార్టీ డిమాండ్ చేస్తుందని జిల్లా కో ఆర్డినేటర్ రేగుంట మహేష్ మాదిగ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 33 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి వాటిని బడా పెట్టుబడిదారులకు అమ్మాలనే సీఎం కెసిఆర్ నిర్ణయం దౌర్జన్యమనీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు దళితులకు 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని, అధికారం వచ్చిన తర్వాత దళితులను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రములో ప్రభుత్వ భూములు లేవని, ఎవరైనా అమ్మేవారు ఉంటే కొంటామని, అమాయక ప్రజలను కెసిఆర్ మోసం చేస్తున్నారన్నారు. కార్పోరేట్ పెద్దలకు ప్రభుత్వ భూములను అమ్మేందుకు కమిటీలు వేశారన్నారు. ఎస్టీ ఎస్సీ లకు కేసీఆర్ ప్రకటించిన 3 ఎకరాల భూమి పంపిణీ చేసిన తర్వాతే, అమ్ముకోవాలన్నరు.

## మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి:సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (ప్రజా పాలన):మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి ప్రణయ్ తో కలిసి విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులు వివిధ కంపెనీల కాంట్రాక్టర్ల వద్ద చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని, మూడు నెలలుగా వేతనాలు అందక తమ కుటుంబ పోషణ భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్లో ఉన్న వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేకసార్లు మా సమస్యలు పరిష్కరించాలని సంబంధిత కాంట్రాక్టర్లు,అధికారులతో, చెప్పిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నుండి కూడా మా పై నిర్లక్ష్య ధోరణి కనబడుతుందని, ఇలాగే ఎమ్మెల్యేలకు మంత్రులకు ఒక నెల వేతనం రాకపోతే ఎలా ఉంటుందో, కాంట్రాక్ట్ కార్మికుల బాధలు అప్పుడు అర్థం అవుతాయని అన్నారు. ఇప్పటికైనా కార్మికుల శ్రమను గుర్తించి పిఆర్సి కమిషన్ ఛైర్మన్ బిశ్వాల్ సిఫారసుల మేరకు మినిమం బేసిక్ పే వివిధ కేటగిరీల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, స్కిల్ అఫ్ సిల్క్, సెమి సర్కిల్ వర్కర్స్ కు రూ 19 వేలు, రూ 22వేలు, రూ 31,40, లు ఇవ్వాలని సిఫారసు జారీ చేసిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ ఉత్తర్వులను గాలికొదిలేసి కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర నష్టం చేసే జీవో నెంబర్ 60 ను విడుదల చేసిందన్నారు. కార్మికులకు మరో జీవోను విడుదల చేసిందని జీవో నెంబర్ 64 ప్రకారం కార్మికులకు రూ 10,400, వేతనాలు నిర్ణయించి ఇవ్వాలని ఉంది, కనీసం ఈ జీవో అమలు చేసి పెరిగిన వేతనాలపై పిఆర్సి లో 30 శాతం అమలు చేయాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరిస్తే జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహించి, తమ హక్కులు సాధించుకుంటామని, రానున్న కాలంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఈ ఎస్ ఐ, పిఎఫ్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కరోనాతో చనిపోయిన మిషన్ భగీరథ కార్మికులకు 50 లక్షల ఎక్స్గ్రేషియా, ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ కుమార్, అభి, నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువుల పంపిణీ



గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి, వీరన్నగూడెం గ్రామ పంచాయతీ సిబ్బందికి,పారిశుద్ధ్య కార్మికులకు అక్షయ పాత్ర వారి సహకారంతో మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ మరియు ఫౌండేషన్ సభ్యులు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బొంతపల్లీ సర్పంచ్ ఆలేటి నవీన రెడ్డి ఎంపీటీసీ నాగేందర్ గౌడ్ ఉప సర్పంచ్ సంజీవరెడ్డి నాయకులు శ్రీనివాసరెడ్డి భద్రప్ప పొన్నబోయిన వేణు మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 30% వేతనం పెంచి అమలు చేయాలి




కొత్తగూడెం, జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు 11వ పిఆర్సి లో పేర్కొన్న చివరి బేసిక్ వేతనం 19 వేల పైన 30% వేతనం పెంచి అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట కమిటి పిలుపు లో బాగంగా ఈ రోజు కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం ఇవ్వటం జరిగింది.అనంతరం ఐ.ఎఫ్.టి.యు జిల్లా ఉపాద్యక్షులు యన్ .సంజీవ్ మాట్లాడుత్తు ఉమ్మడి రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులు 2014 ఫిబ్రవరి 8 నుండి 12వ తేదీ వరకు సమ్మె చేయడం జరిగిందని, ఈ సమ్మె సందర్భంగా 12.02.2014 నా మున్సిపల్ శాఖ మాత్యుల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ, సి.డి.ఎం.ఎ గార్ల సమక్షంలో మున్సిపల్ కార్మిక సంఘాలతో చర్చలు జరిగాయని, ఈ చర్చలలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి ఫైనల్ చేయబడిన చివరి బేసిక్ వేతనం ప్రకారం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు జీతాలను సవరణ చేస్తూ జీవో ఇస్తామని ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీ ప్రకారం ఎనిమిదవ,తొమ్మిదవ పి ఆర్ సి లో చివరి బేసిక్ వేతనం కూడా అమలు చేశారని అన్నారు. కనుక 11వ పిఆర్సి చివరి బేసిక్ వేతనం 19 వేల రూపాయల పైన 30% వేతనం పెంచి మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అట్లాగే గతంలో టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను, ఎన్.ఎం.ఆర్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడెం ఇఫ్టూ ఏరియ అద్యక్షులు పి.సతీష్ .క్రిష్ణ.శివ.కుమార్ తదితరులు పాల్గొనారు.

## రాష్ట్రంలో లాక్డౌన్ పూర్తిగా ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

జూన్ 1 నుంచి 10 వరకు లాక్డౌన్ అమలు చేస్తున్నట్టు ప్రకటించారు. అనంతరం మరో పదిరోజుల పాటు లాక్డౌన్ పొడిగించారు. ఉదయం 6 గంటలనుంచి సాయంత్రం 5 గంటల దాకా లాక్ డౌన్ సడలించాలని, సాయంత్రం 5 గంటలనుంచి 6 గంటల వరకు అంటే గంటపాటు తిరిగి ఎవరి గమ్యస్థానాలకు వారు చేరుకునేందుకు వెసులు బాటు కల్పించాలని నిర్ణయించింది. అయితే తాజా కేబినెట్ సమావేశంలో పూర్తిగా ఎత్తేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## దేశ భద్రతలో కీలకంగా వాయుసేన

(మొదటి పేజీ తరువాయి)

172 మంది ఫ్లయింగ్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. 20,500 గంటల ఫ్లయింగ్ శిక్షణను ఈ బ్యాచ్ పూర్తి చేసిందన్నారు. బీటెక్ పూర్తి చేసిన 87 మంది ఫ్లయింగ్ అధికారులు ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షకులను, సిబ్బందిని అభినందించారు. దేశం కోసం త్యాగం చేయడమే ఫ్లయింగ్ అధికారుల ధ్యేయమన్నారు. దేశ భద్రతలో వాయుసేన కీలకంగా వ్యవహరిస్తోందని చెప్పారు. కరోనా కష్టకాలంలో ఆక్సిజన్ సరఫరాలో వైమానికదళం కీలకపాత్ర పోషించిందని తెలిపారు. సరిహద్దుల్లో పూర్తిగా అప్రమత్తంగా ఉన్నామన్నారు.

## చరిత్ర నిర్మాతలు ప్రజలే: ఈటల రాజేందర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగితే టీఆర్ఎస్కు డిపాజిట్ రాదని ఈటల అన్నారు. నాయకులను కొనుగోలు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధన్నారు. చింతమడక తరహాలో హుజురాబాద్లో పది లక్షలు ఇవ్వాలని ఈటల డిమాండ్ చేశారు. ఎన్నికలు కోరుకున్నది టీఆర్ఎస్ మంత్రులేనని, తాను రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది వాళ్లేనని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## కార్మికుల కుటుంబసభ్యులకు వ్యాక్సిన్ ఇప్పిస్తాం:టీబీజీకేఎస్ శ్రీనివాస రావు



బెల్లంపల్లి జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి:సింగరేణిలో కార్మికులందరికీ వ్యాక్సినేషన్ దాదాపుగా పూర్తి కావస్తున్నదని త్వరలో సింగరేణి కార్మికుల కుటుంబ సభ్యులకు మరియు కాంట్రాక్ట్ కార్మికులకు కరోనా వ్యాక్సిన్ ఇప్పించడానికి కృషి చేస్తామని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజ్ శ్రీనివాస రావు అన్నారు.శనివారం నాడు బెల్లంపల్లి ఏరియా వర్క్ షాప్ లో కార్మికులను కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరూ తప్పకుండా వ్యాక్సిన్ చేసుకోవాలని కార్మికుల అనంతరం కార్మికుల కుటుంబ సభ్యులకు కూడా కాంట్రాక్టు వర్కర్లకు కూడా వ్యాక్సిన్ వేయిస్తా మని తెలిపారు. అనంతరం వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్మికులు పలు సమస్యలనునాయకుల దృష్టికి తీసుకువచ్చారు, వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, వెంటనే సమస్యల పరిష్కారం కోసం నాయకులు ఏరియా వర్క్ షాప్ డిజిఎం శ్రీ శివరామిరెడ్డి తో చర్చించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర ముఖ్య ప్రచార కార్యదర్శి ప్రకాష్ రావు, చర్చల ప్రతినిధి ధరావత్ మంగీలాల్, ఏరియా ప్రచార కార్యదర్శి కుమారస్వామి, ఫిట్ కార్యదర్శి రాజేశం, నాయకులు తిరుపతి, వైకుంఠం,మహేష్, పాల్గొన్నారు.

## దివ్యాంగ ధృవీకరణ పత్రం కోసం స్లాట్ బుక్ చేసుకోవాలి

**జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి బి.శేషాద్రి**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జూన్ 19, ప్రజాపాలన :జిల్లాలోని దివ్యాంగ ధృవీకరణ పత్రం పొందుటకు అర్హులైన వారితో పాటు సదరం ధృవపత్రం పరిమిత కాలము పూర్తి అయిన వారు పునరుద్ధరిం చుకోవడం, నూతనంగా ధృవపత్రం పొందుటకు మీ-సేవ కేంద్రంలో నిర్ణీత తేదీల ప్రకారం స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి బి.శేషాద్రి అన్నారు. శారీరక దివ్యాంగులకు (ఆర్థో) జూలై 8, ఆగస్టు 5, సెప్టెంబర్ 9 తేదీలలో, మూగ, చెవుడు వారికి జూలై 15, ఆగస్టు 12, సెప్టెంబర్ 16 తేదీలలో, కంటిచూపు సమస్య ఉన్నవారికి జూలై 22, ఆగస్టు 18, సెప్టెంబర్ 23 తేదీలలో, మానసిక దివ్యాంగులకు జూలై 29, ఆగస్టు 26, సెప్టెంబర్ 30 తేదీలలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం శిబిరం నిర్వహించడం జరుగుతుందని, అర్హత గల వారు పై తేదీల ప్రకారము స్లాట్ బుక్ చేసుకొని దివ్యాంగ ధృవపత్రం పొందేందుకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# వాతావరణ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ పౌసుమి బసు



వికారాబాద్ జూన్ 19 ప్రజాపాలన బ్యూరో :వర్షాకాలంలో దోమలు ప్రబలకుండ, త్రాగు నీరు కలుషితం కాకుండా వాతావరణ మార్పుల వ్యాధుల నిర్మూలనకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పౌసుమీ బసు అధికారులను ఆదేశించారు. జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాపించే మలేరియా, డెంగీ, చికెన్ గున్యా లాంటి వ్యాధుల నుండి రక్షణ కొరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో ప్రతిరోజు క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు, మురికి కాలువల పరిశుభ్రత పనులను చేపట్టాలన్నారు. త్రాగు నీటి ట్యాంకులను శుభ్రంగా కడిగి క్లోరినేషన్ చేయాలని సూచించారు. త్రాగు నీటి పైప్ లైన్ లలో లీకేజీలు లేకుండా చూడాలన్నారు. బోరింగ్ల వద్ద నీరు నిలువకుండ జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రజలు కూడా తమ ఇండ్ల వద్ద వర్షపు నీరు నిలువకుండ గుంతలను పూడ్చుకోవాలని, ఇంటి పై కప్పుపై వ్యర్థంగా ఉన్న ప్లాస్టిక్ వస్తువులు, టైర్ల లాంటి వాటిలో నీరు నిలువకుండ జాగ్రత్త వహించాలని సూచించారు. గ్రామాలలో, మున్సిపల్ పరిధిలో తప్పకుండ ఫాగింగ్ చేయించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు, సూపర్ వైజర్లు పూర్తి బాధ్యత వహించి బాలింతలు, చిన్న పిల్లలు రోగాల బారిన పడకుండ చర్యలు చేపట్టాలన్నారు. వికారాబాద్ లోని సిహెచ్ సి లో అత్యాధునిక టెస్టింగ్ యంత్రం డి హబ్ ద్వారా 57 రకాల టెస్టులు చేయడం జరుగుతున్నందున పిహెచ్సి లలో రోగులకు సంబంధించిన శాంపిల్స్ పంపినచో టెస్టులు చేసి రోగ నిర్ధారణ చేయడం జరుగుతుందని, మంచి వైద్యం అందించడం జరుగుతుందని తెలియజేసినారు. జిల్లాలో హై – రిస్క్ ప్రాంతాలలో దోమలు, వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు ముమ్మర పారిశుధ్య పనులను చేపట్టి జిల్లాను '0' మలేరియా జిల్లాగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, మలేరియా అధికారి డాక్టర్ సాయిబాబా, డాక్టర్ అరవింద్, వికారాబాద్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యాదయ్య, డిపిఓ రిజ్వానా, లలిత కుమారి, సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన జిల్లా బీజేపీ అధ్యక్షుడు సత్యనారాయణ రావు



సారంగాపూర్, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ పెంబట్ల కోనపూర్ మరియు పోచంపేటలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు పరామర్శించారు. సారంగాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ పెంబట్ల గ్రామానికి చెందిన పత్తి తిరుమల అనే వివాహిత కొద్దీ రోజుల క్రితం మృతి చెందడంతో శనివారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి వారి పిల్లలకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెద్దన్న జిల్లా కార్యవర్గ సభ్యులు గంగరాజం రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు కొక్కు గంగాధర్ జిల్లా ఓబీసీ నాయకులు బాధినేని శేఖర్ మండల ప్రధాన కార్యదర్శి కసనవాద శాంతయ్య మండల ఉపాధ్యక్షుడు ముద్దం శ్రీనివాస్ మండల కోశాధికారి ప్రమోద్ మండల కిసాన్ మోర్చ్ అధ్యక్షుడు తోట సంతోష్ తెలు నరేష్ వంగపెల్లి పవన్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అశ్వరావుపేట చెక్ పోస్ట్ లో కోటి రూపాయల గంజాయి పట్టివేత

అశ్వరావుపేట ప్రజా పాలన ప్రతినిధి : అశ్వరావుపేట లో తెలంగాణ చెక్ పోస్ట్ వద్ద ఈ రోజు శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో అశ్వరావుపేట ఎస్ఐ రామ్మూర్తి తన సిబ్బందితో కలిసి వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక బొలెరో వాహనం లో ఏపీ 31 6:30 కి మళ్ళీ వైపు నుండి వస్తుండగా, దానిలోని వ్యక్తులు అనుమానంగా ఉండటం వలన ఆ వాహనం ఆపి చెక్ చేయగా, మామిడికాయలు క్రింద నల్లటి పట్టాను తీసి తనిఖీ చేయగా ప్రభుత్వం నిషేధిత గుట్కా ప్యాకెట్లు ఉన్నాయి.అంతట అశ్వరావుపేట తహసిల్దార్ సమక్షంలో విచారించగా 130 గంజాయి ప్యాకెట్లు ఉన్నాయి. వాటిని బరువు 686. 500 గ్రాములు ఉన్నాయి .వాటి విలువ సుమారు కోటి రెండు లక్షల 97 వేల రూపాయలు గుర్తించడం జరిగింది .వాటిని ఉత్తరప్రదేశ్కి చెందిన మహమ్మద్ రాహూల్%ం/శీ% ఇబ్రహీం ,ఉతరప్రదేశ్, మహమ్మద్ సల్మాన్ సన్నాఫ్ ఇబ్రహీం ఉతరప్రదేశ్, విశాఖపట్నం జిల్లా చింతపల్లి మండలం లోతుగడ్డ గ్రామానికి చెందిన పొంగి శివ,మరియు పంగి నారాయణ వద్ద కొని, ఉత్తర ప్రదేశ్ లో అధిక ధరలకు తీసుకొని వెళుతున్నట్లుగా అంగీకరించారు .అశ్వరావుపేట బోర్డర్లో 24 గంటలు తనిఖీలు జరుగుతుంటాయి నిషేధిత నిషేధిత వస్తువులు అయినా గంజాయి మరియు ఇతర వస్తువులు తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోంటామని సీఐ ఉపేందర్ తెలిపినారు.



## ప్రభుత్వ భూముల అమ్మకం నమ్మక ద్రోహం:ఎల్ పి హెచ్ ఏస్.రాష్ట్ర నేత బద్రు నాయక్



ఖమ్మం జూన్ 19 ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూముల అమ్మకపు నిర్ణయం నమ్మక ద్రోహంతో సమానం అని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ అన్నారు. సమితి ముఖ్యుల సమావేశం లో అయన మాట్లాడుతు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనా సమయంలో తీవ్రంగా భూముల అమ్మకపు నిర్ణయాన్ని వ్యతిరేకించిన టిఆర్ఎస్ నేడు ఈ వేలం ద్వారా ప్రభుత్వ భూములను అమ్మాలని నిర్ణయం తీసుకోవటం నమ్మక ద్రోహం అని విమర్శించారు. . పాలకులు ప్రజాస్వామ్యంలో ట్రస్టీలుగా వ్యవహరిస్తూ ప్రజల సంక్షేమం , అభివృద్ధిపై మాత్రమే దృష్టిసారించి , ప్రజల వారసత్వ సంపద ను పర్యవేక్షించాలని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ప్రస్తుత పాలకులు ప్రజల అభిప్రాయాలతో సంబంధం లేకుండా ప్రజల సొమ్మును అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. . సబకా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బిజెపి పాలకులు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ప్రైవేటీకరించడం , రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను వేలం వేయడం ప్రజావ్యతిరేక చర్య అని అన్నారు.. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం ప్రభుత్వ భూముల అమ్మకం వల్ల తాత్కాలికంగా లభించే వెసులుబాటు తప్ప భవిష్యత్తులో జరగబోయే పరిణామాలను ఈ పాలకులు ఊహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .. ప్రస్తుత పాలకులు ఈ విధంగా ముందుకు పోతే రేపటి పాలకులు ఏ విధంగా ప్రజల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను చేపడతారని ప్రశ్నించారు . భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు ఉండవని ప్రభుత్వ సొమ్ము తో కొనుగోలు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు . గతంలో టిఆర్ఎస్ బొగ్గుగనులు మాత్రమే ఉండాలని ఓపెన్కాస్టు లను వ్యతిరేకిస్తూ బొందల గడ్డ అని వాటికి పేరు పెట్టి అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ బోందల గడ్డల వైపే మొగ్గు చూపిందని విమర్శించారు.. గిరిజనుల దామాషా ప్రకారం రిజర్వేషన్లు పేరుతో ఓట్లు రాబట్టుకున్న అధికార టీఆర్ఎస్ పార్టీ నేడు ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు . ఇలాంటి చర్యలు తాత్కాలిక ప్రయోజనాలు నెరవేరుస్తాయని భవిష్యత్తు లో మాత్రం ప్రమాద ఘంటికలు మోగిస్తాయి అన్నారు . ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న బిజెపి , టిఆర్ఎస్ ప్రభుత్వాలకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని భద్రు నాయక్ అన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వ్యాక్సిన్ ఇవ్వాలి



వలిగొండ ప్రజా పాలన ప్రతి నిది : మండల కేంద్రంలోని సాయి గణేష్ పంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం బార్లను,వైన్ షాపులను, బెల్టుషాపులను విచ్చలవిడిగా తెరుస్తుందని, పిల్లలు చదివే పాఠశాలలను, కళాశాలలను మూసి వేస్తోందని,బార్లకు ఆఫ్ లైన్ పెట్టి విద్యా సంస్థలకు మాత్రం ఆన్లైన్ చదువులు చెబుతుందని బార్ కి పోతే రాని కరోనా.బడికి పోతే వస్తుందా.అంటూ ఆయన ప్రశ్నించారు.కరోనా వ్యాక్సిన్లను తక్షణవే ఉపాధ్యాయులకు, లెక్చరర్లకు,ప్రొఫెసర్లకు ఇవ్వాలని,18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థికి వ్యాక్సిన్ వేయాలని,కార్పోరేట్ విద్యా సంస్థలను పూర్తిగా నియంత్రించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ వేసి టీచర్ పోస్టులు భర్తీ చేయాలని జే ఎల్,డిఎల్ పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేయాలని ఆయన కోరారు.రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న 40 లక్షల మంది పేద విద్యార్థులకు కంప్యూటర్లు, ట్యాబ్ లు,స్మార్ట్ ఫోన్లు ప్రభుత్వమే సమకూర్చాలని, ప్రభుత్వ పాఠశాలలను కుదించకుండా ఢిల్లీ తరహాలో కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలను నిర్మించి మౌలిక వసతులను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే జూలైలో రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేపడతామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యావిధానం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ త్వరలోనే ఓయు టూ కేయూ వరకు పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహింస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొత్త నర్సింహ స్వామి,యువత అధ్యక్షులు వరికుప్పల మధు,మండల అధ్యక్షులు సాయిని యాదగిరి,వంగాల లక్ష్మీ నారాయణ,మానమ్ చెర్ల రమేష్,రాయిగిరి మాల్లేశ్ గౌడ్,బతిని బాలరాజు,లాగ్గోని వెంకటేష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా రథసారధి జన్మదిన వేడుకలు



బాలపూర్, జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా బిజెపి రథసారధి యావత్ జిల్లాలో ఉన్న బిజెపి శ్రేణులు అందరికీ ఎల్లవేళలా ఏ సమస్యకైనా ముందుండి మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రంగారెడ్డి జిల్లా బీజేపీ రథసారధి జన్మదినోత్సవ సందర్భంగా మీర్ పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు తో కలిసి భాజాపా ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, బిజెపి జిల్లా రథసారథి బొక్క నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గజమాలతో, శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి, మనస్ఫూర్తిగా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. అంచెలంచెలుగా ఉన్నత శిఖరాన్ని పొందాలని అన్నారు. ఈ సందర్భంగా రథసారధి మాట్లాడుతూ..... వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని, ప్రజల్లో పూర్తిగా మార్పు కోరుకుంటున్నారని, బిజెపి శ్రేణులు ప్రతి ఒక్కరూ శ్రద్ధతో బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేసి బిజెపిని గెలిపించాలని అన్నారు. ప్రతి బీజేపీ శ్రేణులకు ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతి ఒక్కరి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు పసునూరి బిక్షపతి చారి. కీసర హరినాథ్ రెడ్డి. కీసర జమున కృష్ణారెడ్డి. భీమ్ రాజ్. లీలా రవి నాయక్. జి ఎస్ కోడూరు సోమేశ్వర్, శ్యామ్ సుందర్, పరమేష్, గోపాల్, శివకుమార్, చందు, మహేష్, కాశీనాథ్, సత్తయ్య, సుధాకర్, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవిద్య - కార్తీక్ ల వివాహామహోత్సవం

### ఆశీర్వదించిన టీ.ఆర్.ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు డాకూరి వెంకటేష్



వెంట్ పల్లి, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): టీ.ఆర్.ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత శ్రీకుమార్ సోదరి శ్రీవిద్య – కార్తీక్ ల వివాహానికి హాజరు అయ్యి నూతన వధూవరులను టీ.ఆర్.ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు డాకూరి వెంకటేష్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్ల జగన్ గౌడ్ ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలలో కోరం నరేష్, పిడుగు శ్రీనివాస్, బొమ్మెన రఘుపతి, డబ్బ రాజారెడ్డి, గొల్లపల్లి రాజెంధర్ మరియు టీఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు కోల్పోయిన నవనీతకు కోరుట్ల అలయన్స్ క్లబ్ చేయూత



కోరుట్ల,జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి):5 సం.ల క్రితం తండ్రి మరణించగా,5 రోజుల క్రితం తల్లి అనారోగ్యంతో మృతి చెందగా, వర్షాలతో కూలిపోయిన పెంకుటింట్లో అనారోగ్యంతో వృద్ధాప్యంలో చివరి రోజులు గడుపుతున్న అమ్మమ్మ దగ్గర బిక్కు బిక్కు మంటు నిస్సహాయ స్థితిలో ఆశ్రయం,సహాయం, అప్పన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న దమ్మన్నపేట్ గ్రామానికి చెందిన పడకండి నవనీత 13 సం. ల చిన్నారికి అలయన్స్ క్లబ్ కోరుట్ల ప్రతినిధులు క్లబ్ సభ్యులు మానవతా దృక్పధంతో అందజేసిన విరాళాలు రూ. 25,116/– లను శుక్రవారం రోజున చిన్నారి నవనీత కు గ్రామ సర్పంచ్ ముందు ఆర్థిక సహాయం గా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ అలై.కటుకం రాజేంద్రప్రసాద్, అలయన్స్ క్లబ్ కోరుట్ల ప్రెసిడెంట్ అలై.బెల్లాల ఎల్లారెడ్డి, సెక్రెటరీ అలై కటుకం రాజ శేఖర్,ట్రెజరర్ అలై.ఎలిగేటి సుమన్, జిల్లా సెక్రెటరీ అలై.కైలాస నాగేశ్వర్ రావు, జిల్లా జాయింట్ ట్రెజరర్ అలై.రుద్ర సుధాకర్, జోన్ చైర్మన్ అలై.కటుకం సురేందర్ లు పాల్గొన్నారు. మానవత్వంతో ఆర్థిక సహాయం విరాళాలు అందజేసిన ఇంటర్నేషనల్ లీడర్స్, జిల్లా లీడర్స్, క్లబ్ లీడర్స్ మరియు గౌరవ క్లబ్ సభ్యులు అందరికి పేరు పేరు న జిల్లా గవర్నర్ మరియు క్లబ్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కోరుట్ల, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల పట్టణంలో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాస్క్ లు, సనిటేజర్ లు పంపిణీ చేశారు. అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయం లోని సిబ్బంది కి మరియు పారిశుధ్య కార్మికులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, జెట్టిలక్ష్మణ్, శేఖర్, ప్రవీణ్,నరేష్,అంజిరెడ్డి,నాసిర్ ,చైతన్య,అజయ్,మరియు

PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 20, జూన్ 2021

# సమ ప్రాధ్యానం లేని దక్షిణ భారతం

జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలన్న ప్రతిపాదన ఒకటి పరిశీలనలో ఉన్నది. అదే గనుక అమలయితే కేంద్రప్రభుత్వ విధానాలు, ప్రాథమ్యాలపై కేరళ, తమిళనాడు మొదలైన రాష్ట్రాలు చూపే కొద్దిపాటి ప్రభావం మరింతగా సన్నగిల్లిపోతుంది. అభివృద్ధి, సంక్షేమాలను అలక్ష్యం చేసిన ఉత్తరప్రదేశ్, బిహార్ మొదలైన రాష్ట్రాలు భారత ప్రభుత్వంలో తమ గణనీయమైన పలుకుబడిని మరింతగా పెంచుకుంటాయి. అధికమవనున్న ఈ అసమానతలు మొదటినుంచీ సున్నితమైన మన సమాఖ్య విధానంపై కొత్త భారాలు, ఒత్తిళ్లను మోపుతాయి. 'భారత గణతంత్ర రాజ్య వ్యవహారాలలో దక్షిణ భారతావనికి సముచిత ప్రాధాన్యం లభించడం లేదు. దక్షిణాది రాష్ట్రాలలో పౌరజీవనంలో హింసాకాండ సాపేక్షంగా స్వల్పం. ముస్లింల పట్ల అసహనమూ తక్కువే. క్రమశిక్షణారాహిత్యం పెద్దగా ఉండదు. అరాచకానికి ఆస్కారం లేని విశ్వవిద్యాలయాలు, మెరుగైన విద్యాప్రమాణాలు, ఉత్కృష్ట పాలనా పద్ధతులు, పరిశుభ్రతకు ప్రాధాన్యం, అవినీతి రాహిత్యం, హిందూ పునరుద్ధరణ వాదం పట్ల లోపించిన ఆసక్తి దక్షిణ భారతావనికి ఒక ప్రత్యేకతను కల్పించాయి. మరి ఈ రాష్ట్రాలకు జాతీయ వ్యవహారాలలో ప్రాధాన్యం లేకపోవడం భారత్‌కే నష్టదాయకం. అంతేకాకుండా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయడమే'. ఈ ఆసక్తికర వ్యాఖ్యలు 1966లో వెలువడిన 'నెహ్రూ: ఏ కాంటెంపరరీ ఎస్టిమేట్' అన్న పుస్తకం లోనివి. రచయిత వాల్టర్ క్రోకెర్ ఆస్ట్రేలియన్ దౌత్యవేత్త. 1960వ దశకంలో మనదేశంలో ఆస్ట్రేలియా హైకమిషనర్‌గా పని చేశారు. భారత ప్రథమ ప్రధానమంత్రిపై తన నిష్పాక్షిక అంచనాలో భాగంగా క్రోకెర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ ఔచిత్యాన్ని కలిగిఉన్నాయి. క్రోకెర్ పుస్తకం వెలువడిన అర్ధశతాబ్ది అనంతరం ఆర్థికవేత్తలు శామ్యూల్ పాల్, కళా సీతారామ్ శ్రీధర్‌లు 'ది పారడాక్స్ ఆఫ్ ఇండియాస్ నార్త్%––%–సౌత్ డివైడ్' అనే పుస్తకాన్ని వెలువరించారు. ఆర్థికాభివృద్ధిలో ఉత్తర భారతావని కంటే దక్షిణ భారతావని గణనీయంగా పురోగమించిందని శామ్యూల్, శ్రీధర్ వాదించారు. చాలవరకు అధికారిక గణాంకాలపై ఆధారపడి వారు ఆ అభిప్రాయానికి వచ్చారు. వారు తమ అధ్యయనాన్ని రెండురీతుల్లో నిర్వహించారు. తొలుత దక్షిణాదిలో ప్రధాన రాష్ట్రమైన తమిళనాడును, ఉత్తరాదిన ప్రధాన రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌తో పోల్చి చూశారు. ఆ తరువాత నాలుగు దక్షిణాది రాష్ట్రాలు–తమిళనాడు, కర్ణాటక, అవిభక్త ఆంధ్రప్రదేశ్, కేరళను నాలుగు ఉత్తరాది రాష్ట్రాలు –ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లతో పోల్చి చూశారు. వారు పరిగణనలోకి తీసుకున్న డేటా 1960తో ప్రారంభమయింది. ఆ తొలి సంవత్సరంలో తమిళనాడులో సగటు తలసరి ఆదాయం ఉత్తరప్రదేశ్‌లో కంటే 51శాతం అధికంగా ఉంది. 1980 దశకం తొలినాళ్లలో ఆ తేడా 39 శాతానికి తగ్గింది. దరిమిలా ఆ అంతరం శీఘ్రగతిన పెరిగింది. 2005లో తమిళనాడులో నివశించే వారి సగటు తలసరి ఆదాయం ఉత్తరప్రదేశ్‌లో నివశించే వారి తలసరి ఆదాయం కంటే 128 రెట్లు ఎక్కువ. ఆన్‌లైన్‌లో లభ్యమవుతున్న సమాచారం ప్రకారం 2021లో ఆ ఆదాయ వ్యత్యాసం దాదాపు 300 శాతానికి పెరిగింది. రెండు అంశాలలో దక్షిణాది రాష్ట్రాలు ఉత్తరాది రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉన్నాయి. అవి: మహిళా అక్షరాస్యత, శిశు మరణాలు, జీవిత పరిమాణం మొదలైన మానవాభివృద్ధి సూచకాలుబీ ఆర్థికాభివృద్ధికి కీలకమైన సాంకేతిక విద్య, విద్యుదుత్పత్తి, రహదారుల విస్తరణ, నాణ్యత. మానవాభివృద్ధి అంశాలలో పురోగతి ఆధునిక ఆర్థికాభివృద్ధి కార్యకలాపాలకు అవసరమైన సుశిక్షిత, ఆరోగ్యవంతులైన సిబ్బందిని సమకూర్చగా సాంకేతిక విద్యలో పురోగతి ఉత్పాదక సామర్థ్యాన్ని ఇతోధికంగా పెంపొందించింది. పాలనాపరమైన సూచకాలలో కూడా దక్షిణాది రాష్ట్రాలే మెరుగ్గా ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలల, ఆసుపత్రుల నిర్వహణ నాణ్యంగా ఉంది. చదువును మధ్యలో ఆపివేసేవారి సంఖ్య తక్కువ కాగా ఆసుపత్రులలో అవసరాల మేరకు డాక్టర్లు ఉండడమే కాకుండా వైద్యసామగ్రి నిల్వలకు లోటు లేదు. ఉత్తరాది పట్టణాలలోని మురికివాడల కంటే దక్షిణాది పట్టణాలలోని మురికివాడలు పరిశుభ్రత, తాగునీరు మొదలైన సదుపాయాలలో అన్నివిధాల మెరుగ్గా ఉన్నాయి. ఉత్తరాది–దక్షిణాది రాష్ట్రాల మధ్య వ్యత్యాసం సాపేక్షంగా ఇటీవలి పరిణామమేనని శామ్యూల్, శ్రీధర్ నిర్ధారించారు. ఇప్పుడు విశ్వసించడం కష్టమే కావచ్చు గానీ 1960లో గ్రామీణ పేదరికం ఉత్తరప్రదేశ్‌లో కంటే తమిళనాడులోనే అధికంగా ఉంది. 1980వ దశకం నుంచి దక్షిణాది రాష్ట్రాలు ఉత్తరాది రాష్ట్రాల కంటే అన్నివిధాల ముందంజ వేయడం ప్రారంభమయింది. 1990ల నుంచి వీటి అభివృద్ధిలో అంతరాలు వేగవంతమయ్యాయి. శామ్యూల్, శ్రీధర్‌ల అధ్యయనం గణాంకాల ఆధారంగా జరిగింది. సామాజికశాస్త్ర పరమైన విశ్లేషణల జోలికి వారు పోలేదు. దక్షిణాదిలో సాంఘిక సంస్కరణల ప్రాధాన్యాన్ని కూడా వారు సూచనప్రాయంగా మాత్రమే ప్రస్తావించారు. హిందూ–ముస్లిం ఘర్షణలు దాదాపుగా లేకపోవడమనే వాస్తవాన్ని సైతం వారు ప్రస్తావించనే లేదు. అయినప్పటికీ సామాజిక అభ్యున్నతి, ఆర్థికాభివృద్ధిలో ఉత్తరాది రాష్ట్రాల కంటే దక్షిణాది రాష్ట్రాలు మెరుగ్గా ఎందుకు ఉన్నాయో అర్థం చేసుకోవడానికి సాంఘిక, సాంస్కృతిక అంశాలు కీలకమైనవి. తమ అధ్యయనం స్వభావం, పరిమితుల దృష్ట్యా క్రోకెర్ పుస్తకాన్ని వీరిరువురు పరిగణనలోకి తీసుకోలేదు. అయితే ఆస్ట్రేలియన్ దౌత్యవేత్త ప్రధానంగా ఎత్తిచూపిన సాంస్కృతిక అంశాలు, ఉత్తర, దక్షిణ భారత రాష్ట్రాల అభివృద్ధి పథాలలో తేడాలను అర్థం చేసుకోవడానికి బాగా ఉపకరిస్తాయి. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయినప్పుడు దక్షిణాది రాష్ట్రాలు వాటి వల్ల బాగా లబ్ధి పొందాయి. నైపుణం కలిగిన ఆరోగ్యదాయక కార్మికశక్తి అధికంగా ఉండడమే ఇందుకు కారణం. గత శతాబ్ది చివరి దశకం, ఈ శతాబ్ది ప్రథమ దశకంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో ఫ్యాక్టరీలు, ఇంజనీరింగ్ కళాశాలలు, సాఫ్ట్‌వేర్ పార్క్‌లు, ఫార్మాసూటికల్ సంస్థల ఏర్పాటు ముమ్మరమవగా ఉత్తరప్రదేశ్, బిహార్ మొదలైన ఉత్తరాది రాష్ట్రాలు ఎడతెగని మతతత్వ ఘర్షణలు, కుల వైషమ్యాలలో చిక్కుకున్నాయి. రామ జన్మభూమి ఉద్యమం, హిందూత్వ అఘాయిత్యాలు ఉత్తరాది రాష్ట్రాలను కుదిపివేశాయి. దక్షిణాదిలో వీటి ప్రభావం మొత్తంగా కాకపోయినప్పటికీ ఇంచుమించు చాలా తక్కువ. ఇటీవలి కాలంలో దక్షిణాది రాష్ట్రాలు, ఉత్తరాది రాష్ట్రాల కంటే అన్ని విధాల ముందంజ వేయడానికి కారణాలేమిటో అర్థం చేసుకోవడానికి చరిత్రను కూడా లోతుగా అవలోకించవలసి ఉంది. సముద్రతీర ప్రాంతాలైన దక్షిణాది రాష్ట్రాలకు విదేశీయులు దురాక్రమణదారులుగా కాకుండా వ్యాపారులు, యాత్రికులుగా వచ్చేవారు. దాంతో పరప్రాంతాల నుంచి వచ్చిన వారి పట్ల ఎటువంటి పక్షపాతం లేకుండా నిష్కపటంగా వ్యవహరించడం దక్షిణాది ప్రజలకు శతాబ్దాల పూర్వం నుంచే అలవడింది. దేశ విభజన భయానక సంఘటనలు ఏవీ దక్షిణ భారతావనిలో సంభవించలేదు. వాటి బాధాకర స్మృతుల ప్రభావం దక్షిణాది ప్రజలపై ఏ మాత్రం లేదు. సాంఘికరంగంలో బ్రాహ్మణాధిపత్య వ్యతిరేక ఉద్యమాలు ఉత్తరాదిలో కంటే దక్షిణాదిలోనే తొలుత ప్రారంభమయ్యాయి. శ్రీనారాయణ గురు, పెరియార్ మొదలైన సంస్కర్తలు కులం, జెండర్ విషయాలలో సమతావాదాన్ని ప్రజల మనస్సుల్లో నెలకొల్పారు. అయితే, దక్షిణాది రాష్ట్రాలలో అన్ని రంగాలలో ఆరోగ్యకరమైన పరిస్థితులు లేవు. తమిళనాడులోని వివిధ ప్రాంతాలలో దళితులు ఎదుర్కొంటున్న అణచివేత ఆ రాష్ట్రానికి ఒక సిగ్గుచేటైన విషయం. కర్ణాటకలో హిందుత్వ శక్తుల ప్రాబల్య, ప్రభావాలు క్రమంగా పెరుగుతున్నాయి. వాటి పర్యవసానాలు ఆరోగ్యకరంగా లేవు. 1960 దశకంలో దక్షిణాది రాష్ట్రాలలో అవినీతి సాపేక్షంగా చాలా తక్కువే అయినప్పటికీ ఆర్థిక సంస్కరణల అనంతరం హైదరాబాద్, బెంగలూరు, చెన్నైలలోని రాజకీయవేత్తలు అక్రమార్జనలలో ఉత్తరాదిలోని వారికి ఏమీ తీసిపోవడం లేదు. అయినప్పటికీ జాతీయ ఆర్థికవ్యవస్థకు దక్షిణాది రాష్ట్రాలు ఉత్తర భారతావని కంటే అధికంగా దోహదం చేస్తున్నాయి. కేంద్రప్రభుత్వ ఆదాయంలోనూ దక్షిణాది నుంచి సమకూరేదే అధికం. ఆర్థికాభివృద్ధి విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ఉత్తరాది రాష్ట్రాల కంటే చాలా ముందంజలో ఉన్నాయి. ఈ పురోగతికి క్రోకెర్ సూచించిన సాంఘిక, సాంస్కృతిక అంశాలు, ముఖ్యంగా విద్యకు ప్రాధాన్యం, మెరుగైన పాలనా ప్రమాణాలు, హిందూ పునరుద్ధరణ వాదంలో అనాసక్తి విశేషంగా తోడ్పడ్డాయనడంలో సందేహం లేదు. దక్షిణ భారతావని అద్భుతమైన సామాజిక అభ్యున్నతి, ఆర్థిక పురోగతి సాధించినప్పటికీ కేంద్రస్థాయిలో ఇప్పటికీ దానికి అంతగా ప్రాధాన్యం లేకపోవడం కొనసాగుతూనే ఉంది. ఉన్న ప్రాధాన్యం కూడా త్వరలో మరింత తగ్గిపోవచ్చు. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలన్న ప్రతిపాదన ఒకటి పరిశీలనలో ఉన్నది. అదే గనుక అమలయితే కేంద్రప్రభుత్వ విధానాలు, ప్రాథమ్యాలపై (ప్రజలకు శ్రేయో పాలన నందించిన) కేరళ, తమిళనాడు మొదలైన రాష్ట్రాలు చూపే కొద్దిపాటి ప్రభావం మరింతగా సన్నగిల్లిపోతుంది. అభివృద్ధి, సంక్షేమాలను అలక్ష్యం చేసిన ఉత్తరప్రదేశ్, బిహార్ మొదలైన రాష్ట్రాలు భారత ప్రభుత్వంలో తమ గణనీయమైన పలుకుబడిని మరింతగా పెంచుకుంటాయి. అధికమవనున్న ఈ అసమానతలు మొదటినుంచీ సున్నితమైన మన సమాఖ్య విధానంపై కొత్త భారాలు, ఒత్తిళ్లను మోపుతాయి.

# సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న మోసాలు..

ఇటీవలి కాలంలో సోషల్ మీడియా వినియోగం అధికమయ్యింది. అదే సమయంలో సోషల్ మీడియా వేదికగా చేసుకుని సైబర్ నేరగాళ్లు అనేక మోసాలకు పాల్పడుతున్నారు. సోషల్ మీడియా నందు ప్రచారం చేస్తూ నకిలీ వస్తువులను విక్రయిస్తున్నారు. బ్రాండ్ ఖాతాల పేరుతో మంచి వస్తువులు విక్రయిస్తాం అంటూ మోసం చేసే నకిలీ అకౌంట్లు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ లలో అనేకం ఉన్నాయి. ఓ సర్వే ప్రకారం రోజుకు 50 వేల నకిలీఖాతాలు ఇలాంటి వస్తువులను విక్రయిస్తున్నట్లు తేలింది. దాదాపు ఏడాదికి 65 మిలియన్ల నకిలీ పోస్టులు సోషల్ మీడియా నందు ప్రత్యక్షమవుతున్నట్లు సమాచారం. వాటిల్లో అధికంగా బ్యాగులు, షూస్, వస్త్రాలు ఇంకా కొన్ని నకిలీ బ్రాండ్ వస్తువులు అమ్ముతున్నట్లు వెల్లడవుతున్నది. అదేవిధంగా మంచి వడ్డీ రేటుతో లోన్ ఇస్తామని సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా ద్వారా మెసేజ్ చేస్తుంటారు. ఏదో విధంగా బాధితుల నుంచి డబ్బు లాగాలని వాళ్లు చూస్తారు. ఒక్కసారి డబ్బు నేరగాళ్ల ఎకౌంట్ లల్లో వేశాక మళ్లీ కనిపించరు. డబ్బు కూడా పోతుంది. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఉద్యోగాల పేరుతో మోసగాళ్లు నిరుద్యోగులకు వల వేస్తారు. చిరునామా, ఫోన్ నంబర్, పాస్ పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి వివరాలను నిరుద్యోగుల నుంచి సేకరిస్తారు. అంతే ఆ వివరాలను వారికి ఇచ్చారంటే వారు మోసపోయినట్లే. ఆ వివరాలతో నేరగాళ్లు రుణాలు, క్రెడిట్ కార్డులు వారి పేరుపై తీసుకుని డబ్బు వాడుకుంటారు. పెట్టుబడి పేరుతో తక్కువ సమయంలో ఎక్కువ సంపాదిస్తారని సైబర్ నేరగాళ్లు మీకు ఆశలు కల్పిస్తారు. ఒక్కసారి వారు చెప్పినట్టు ఇన్వెస్ట్ చేయగానే వాళ్ల ఆచూకీ తెలీదు. డబ్బు తిరిగి రాదు. ఇంకా విశేషమేమంటే వాళ్ల పోస్టుల్లో లగ్జరీ కార్లు, మంచి డిజైనర్ బట్టలతో పోస్టులు పెట్టి తాము తక్కువ వయసులోనే ధనవంతులైనట్లు కలరింగ్ ఇస్తారు. ఖరీదైన గ్యాడ్జెట్స్, క్లాత్ బహుమతులుగా ఇస్తున్నామంటూ నమ్మబలుకుతారు. వాటిని పొందాలంటే డెలివరీ ఛార్జీలు చెల్లించాలని ఇంకా వ్యక్తిగత సమాచారం ఇవ్వాలంటూ మోసం చేస్తారు. ఇటీవల ఆన్లైన్ రిలేషన్‌షిప్ పేరుతో సైబర్ నేరగాళ్లు అనేక మోసాలకు పాల్పడుతున్నారు. ఇందుకోసం వాళ్లు నెలలు, సంవత్సరాలు కూడా బాధితులతో టచ్ లో ఉంటున్నారు. మంచి సమయం చూసుకుని ఆరోగ్యపరంగా ఎమర్జెన్సీ ఉందనో మరేదో చెప్పి డబ్బు లాగుతున్నారు. ఇలాంటి మోసాల నుంచి ఎలా తప్పించుకోవాలంటే అన్ని సోషల్ మీడియా ఖాతాలకు ఒకే పాస్ వర్డ్ వాడటం మానేయాలి. వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితో ఎక్కువగా పంచుకోకూడదు. ఇంకా సోషల్ మీడియా నందు పెట్టే ఫొటోలు, వీడియోల్లో వ్యక్తిగత సమాచారం లేకుండా చూసుకోవాలి. అపరిచిత వ్యక్తులు, అనుమానిత ఖాతాల నుంచి వచ్చే మెసేజ్ లకు రిప్లై ఇవ్వకూడదు. సోషల్ మీడియాను వినియోగిస్తున్న అమ్మాయిలు ముఖ్యంగా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు చెబుతున్నారు. సోషల్ మీడియా ద్వారా చేసే స్నేహాలకు ఒక పరిధి ఉంటుందని, ఆ పరిధి దాటి గుడ్డిగా నమ్మి ముందుకు వెళ్లవద్దని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎవరు పడితే వారిని నమ్మి ఫొటోలు షేర్ చేయడం, డబ్బులు పంపించడం చెయ్యొద్దని పదేపదే హెచ్చరిస్తున్నారు. బాగా చదువుకున్నవాళ్ళు కూడా ఇలాంటి మోసగాళ్ళ చేతిలో మోసపోవడం తరచుగా జరుగుతుందని, అందుకే సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

– వాసిలి సురేష్
9494615360

# ప్రశ్నిస్తేనే భవిష్యత్తు



'నీవుఆశించే మార్పునకు నువ్వే ప్రతీక కావాల'ని పౌరుల బాధ్యతను ఎలుగెత్తి చాటారు మహాత్మా గాంధీ. రాష్ట్ర భవితకు, తమ భవితకు యువత కంకణబద్ధులు కావాలి. ప్రశ్నించడం మొదలు పెట్టాలి. ప్రశ్నిస్తేనే యువతకి భవిత. అసమర్థత, అవినీతి, అవ్యవస్థ, స్వార్థం వంటి సమస్యలు యువత ముందున్న సవాళ్ళు. యువతలో అత్యధికులు స్వయం ఉపాధికల్పన, ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నవారే. అందుకే దుష్టరాజకీయ శక్తుల పీచమణిచేలా వారు కదం తొక్కాలి. వర్తమానమే కాదు, భవిష్యత్ కూడా లేదని గుర్తించి సంఘటిత శక్తిగా యువత సత్తా చాటాలి. కులాలు, మతాలు, వర్గాల పేరుతో ప్రజలను విడదీస్తున్నారు పాలకులు. ఈ పరిస్థితులను అర్థం చేసుకొని తిప్పికొట్టకపోతే పెను ప్రమాదం ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం యువత డబ్బే ప్రధానంగా చూస్తూ రాష్ట్ర ప్రయోజనాలు గురించి ఆలోచించక పోవడం విచారకరం. కుండలోకి అన్నం, జేబులోకి డబ్బులు వచ్చి చేరడంతో ప్రభుత్వం ఏం చేసినా, చెయ్యకపోయినా ప్రశ్నించడం యువత మానేసింది. వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రత్యక్షంగా 1600 మందికి ఉద్యోగాలు కల్పించవచ్చని క్యాడ్ బరీ సంస్థ ఆ మధ్య ప్రకటించింది. మరి ఆ విధంగా చూస్తే లక్ష కోట్ల ప్రజాధనం దోపిడీ చేసినవారు లక్షా 60 వేల మంది యువత భవిష్యత్తును బలితీసుకొన్నారని అర్థం చేసుకోవాలి. అసమర్థుల, అక్రమార్కుల, అవినీతిపరుల పాలబడిన భావి నవ్యాంధ్ర నిర్మాణం గాడిలో పడాలంటే పదును, పరిణితితో ప్రశ్నించే యువజనమే కీలకం. గత ఎన్నికల ముందు యువతకు ఎన్నో హామీలిచ్చి, వారిని బులిపించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తమను ఉద్ధరించింది ఏమిటని ప్రశ్నించాలి. ప్రజలెన్నుకొన్న ప్రభుత్వం వారి అవసరాలు తీర్చడానికి కాకుండా, దోపిడీ విధానాన్ని కొనసాగిస్తూ ప్రజల ఆస్తులను సొంత ఆస్తులుగా భావించి అమ్మేస్తున్నది. అయినవారికి కోట్ల విలువ చేసే ఆస్తులు కారుచౌకగా కట్టబెడుతున్నది. తాయిలాల ఉరవడిలో కొట్టుకుపోతున్న యువత విచక్షణ లేకుండా ఓట్లు వేయడం వల్ల ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. సామాన్య పౌరులు, మేధావులు, యువత ఎంతో బాధ్యతతో, జాగరూకతతో వ్యవహరించాల్సిన సమయమిది. సమాజం ఉన్నతంగా, ఉత్తమంగా పరిఢవిల్లడానికి ప్రశ్నల ప్రవాహాన్ని నిరంతరం వారు కొనసాగించాలి. ప్రశ్న సకల జనహితానికి దోహదపడుతుంది. ప్రశ్నే ప్రగతికి పునాది. అజ్ఞానులకు, అసమర్థులకు, అహంకారులకు ప్రశ్నే విరోధి. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలని కోరుకొనే మేధావులు, రాజకీయాల్లో విలువలు అడుగంటాయని వగచే సంఘాలు ఒకసారి కళ్ళు తెరచి చూడాలి. రాష్ట్రంలో ఏం జరుగుతోందో ప్రజలకు నిర్భయంగా చెప్పగలిగే మేధావులు ముందుకు రావాలి. ప్రతి వ్యక్తి మీద ఏదో ఒక సిద్ధాంత ప్రభావం ఉంటుంది. మేధావులు కూడా తాము కట్టుబడిన సిద్ధాంతానికి అనుగుణంగానే ఆలోచిస్తారు. వారి ఆలోచనలకు విరుద్ధంగా పాలకుల పనితీరు ఉంటే విమర్శించడం సహజం. కానీ ప్రస్తుత పాలకులు విమర్శకులపై ఏదో ఒక ముద్రవేసి వారి నోళ్ళు మూయిస్తున్నారు. ఆ ముద్రలకు భయపడి చాలామంది మేధావులు నోళ్ళు కుట్టేసుకుంటున్నారు. మరికొంతమంది మేధావులు వ్యక్తపరిచే అభిప్రాయాలు చూస్తుంటే వారి వాదనల్లో ఏది సత్యమో, ఏది అసత్యమో తేల్చడం కష్టమవుతుంది. ఇటువంటి కుహనా మేధావుల వల్ల సమాజానికి చేటు తప్ప ఎటువంటి ప్రయోజనం ఉండదు. నిజమైన మేధావులు తాము చెప్పదలుచుకున్నది నిర్భయంగా చెప్పడానికి ఏమాత్రం సంకోచించరు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, సంఘటనలపై ప్రజాస్వామ్యవాదులు, మేధావులు గళం విప్పాలి. సంఖ్యా బలంతో రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంటరీ సంప్రదాయాలను, పద్ధతులను, చట్టాలను కాలరాసి ఇష్టానుసారం పాలన సాగిస్తున్నది. జనచైతన్యమే ప్రజాస్వామ్యానికి రక్ష. ప్రభుత్వం సక్రమమైన పాలన అందించనప్పుడు ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలదే. పౌరులు ఓటు వేసి తమ బాధ్యత తీరినట్లు భావించడం వల్లనే అరాచకం, అహంకారం, స్వార్థం, అవినీతి, నియంతృత్వం పెరిగిపోయాయి. నిరంతరం ప్రభుత్వ పనితీరును ప్రశ్నించే పరిపక్వత, చైతన్యం ప్రజల్లో ఉండాలి. పాలనలో ప్రజాస్వామ్య పద్ధతులకు పాతరేసినప్పుడు పౌరసమాజం, మేధావి వర్గం, సామాజిక కార్యకర్తలు ప్రశ్నించడంలో చురుగ్గా వ్యవహరించాలి. 16వ లూయి చక్రవర్తి కాలంలో ఫ్రెంచ విప్లవాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. రాజు దాష్టీకాలు భరించలేక, పాలకుల అరాచకం సహించలేక ప్రజలంతా తిరగబడ్డారు స్వేచ్ఛ కోసం, సమానత్వం కోసం, హక్కుల సాధన కోసం. కాబట్టి ప్రశ్నించకపోతే ప్రగతి లేదని గుర్తించి ప్రశ్నించడం మొదలుపెట్టాలి

# సిద్ధాంతం తోనే సమాజం అభివృద్ధి:భాజాపా

## స్వచ్ ఈ సేవా కేంద్రాల ఏర్పాటుకై దరఖాస్తు చేసుకోండి:సీఈఓ శ్రీధర్



బెల్లంపల్లి జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి:స్వచ్ ఈ సేవ కేంద్రాలు ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందేందుకు అర్హత ఆసక్తిగల అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సీఈవో శ్రీధర్ తెలిపారు.శనివారం నాడు ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకై ఏర్పాటు చేసిన ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, ఈ సేవా కేంద్రాల ద్వారా ఆన్ లైన్ లో వివిధ బిల్లుల చెల్లింపులు బస్సు, రైలు మరియు విమానాల టికెట్ల బుకింగ్ లు కొత్త పాన్ కార్డు అప్లై, మరియు కరెక్షన్స్, వివిధ రకాల టెలికాం పోస్ట్ పెయిడ్ ప్రీపెయిడ్ రీఛార్జిలు, అన్ని బ్యాంకుల మనీ ట్రాన్స్ఫర్స్, ఆధార్ ఆదారిత పేమెంట్స్, వినియోగదారులకు మైక్రో ఎటిఎం సేవలు అందించడం డేటా కార్డ్ ల్యాండ్ లైన్ బిల్ పేమెంట్స్ డిటిహెచ్ ఇన్సూరెన్స్ పేమెంట్స్ మొదలగు ఆన్లైన్ సేవలు వినియోగదారులకు అందిస్తూ స్వయం ఉపాధి పొందవచ్చునని, దరఖాస్తు చేసుకునే ఎస్సీ ఎస్టీ ఓ బి సి మైనారిటీ ఆర్థికంగా వెనుకబడిన అభ్యర్థులు వికలాంగులు పదవీ విరమణ చేసిన వారు మహిళా అభ్యర్థులకు రిజిస్ట్రేషన్ ఫీజు లో 40 శాతం తగ్గింపు ఉంటుందని ఆయన తెలిపారు. దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా %ఽఽఽ.ంఖఎష్ట్రవంవఞు.ఎశీఎ% ద్వారా జూలై 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని పూర్తి వివరాల కోసం 9154252666 సంప్రదించాలని ఆయన తెలిపారు.

## నిరుపేదలకు, యాచకులకు భోజనం పంపిణీ



బెల్లంపల్లి జూన్ 19 ఇది ప్రజా పాలన ప్రతినిధి:ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీ మరియు ముస్లిం మైనార్టీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి రైల్వేస్టేషన్ కాల్ టెక్స్ ప్రాంతంలో శనివారంనాడు నిరుపేదలకు, యాచకులకు భోజనాలను ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక తాళ్ల గురజాల ఎస్ ఐ బి. సమ్మయ్య ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాయితీగా సేవలు అందించడంలో ఉన్న తృప్తి మరి ఎందులో లేదని ముస్లిం సోదరులు చేస్తున్న ఈ కార్యక్రమం ఎంతో అభినందనీయమని దీన్ని అందరూ ఛాలెంజ్ గా తీసుకొని నిరుపేదలకు సహాయపడితే అంతకంటే మించినది ఏమీ లేదని అన్నాడు.ఈ క్రమంలో త్రీ టౌన్ కానిస్టేబుల్ సుభాష్, రాష్ట్ర అధ్యక్షులు అన్వర్ ఖాన్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యం ఏ. అజీజ్, మొహమ్మద్ రఫీ, ముహమ్మద్ ముస్తఫా, ముహమ్మద్ జాఫర్ ఆల్ ముస్లిం మైనార్టీ యూత్ కమిటీ సభ్యులు రషీద్ ఖాన్, అష్రాఫ్ అలీ, ఫెరోజ్ ఖాన్, ఉబేద్, గజ్జల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి, వృద్ధులకు మాస్కులు శానిటైజర్ ల పంపిణీ



బెల్లంపల్లి జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి:మాజీ ఎంపీ, ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ 51వ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం నాడు బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి, వృద్ధులకు మాస్కులు మరియు శానిటైజర్ లను పంపిని చేసినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతిసారి ఏదో ఒక స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే 51వ జన్మదినాన్ని పురస్కరించుకొని కరోనా వ్యాప్తి చెందకుండా ఉపయోగపడేందుకు శానిటైజర్ లను మాస్క్ లను ఫ్రంట్ వారియర్స్ అయిన మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి, వయోవృద్ధులకు బజార్లో అందజేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జి చిలుముల.శంకర్,టీపీసీసి ప్రచార కార్యదర్శి బండి.ప్రభాకర్, పట్టణ ఉపాధ్యక్షులు లెంకల శ్రీనివాస్,మాజీ మునిసిపల్ కౌన్సిలర్ రొడ్డ శ్యామ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎలుక ఆకాష్,మేకల శ్రీనివాస్, రామ్మోహన్, గడ్డం మొండి, తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్ట్ కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించిన సీఐ



బెల్లంపల్లి జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక స్వచ్ఛంద సేవకుడు తాజ్ తెలంగాణ బేకరీ నిర్వాహకుడు ఉస్మాన్ పాషా, అతని అనుచరులు హనుమాన్ జ్యోషి, రాకేష్, అభిషేక్ కార్వ సమకూర్చిన ఒక నెల సరిపడా నిత్యవసర సరుకులను వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముస్కే రాజు ఇటీవల బెల్లంపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గడ్డం రమేష్ కుటుంబానికి శనివారం అందించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గడ్డం రమేష్ తన రచనల ద్వారా ఎంతోమందికి సహాయ సహకారాలు అందించారని ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేశారని పత్రికా రంగంలోనూ మీడియా రంగంలోనూ ఆయన చేసిన సేవలు స్థానిక ప్రజలకు చిరకాలంగా గుర్తుండి పోతాయని ఆయన మరణం పత్రికా రంగానికి స్థానిక ప్రజలకు వారి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు ఉస్మాన్ పాష లాగా యువత ముందుకు వచ్చి బీద వారిని ఆదుకోవాలని ఆయన హితవు పలికారు, ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద కార్యక్రమ నిర్వాహకులు హనుమాన్ జ్యోషి, రాకేష్, అభిషేక్ కార్వా, అశోక్ జోషి, కృష్ణ బంగ్, వర్షిత్, శ్రీను లాల్,హాజీ, తదితరులు పాల్గొన్నారు.



బాలపూర్,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: పదవులను బాధ్యతగా భావించి పార్టీ కోసం పని చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామంలోనీ బిజెపి కార్యాలయంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర సెల్ కో- కన్వీనర్ గా నడికుడి యాదగిరి కి నియామక ఉత్తర్వులు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి , కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి తో కలిసి మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తదితరుల చేతుల మీదుగా శనివారం నాడు మాజీ సర్పంచ్ నడికుడి యాదగిరి కి అందజేశారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ.....బీజేపీ హిందూత్వ సిద్ధాంతంతోనే సమాజ అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. బిజెపి శ్రేణులకుపదవులను బాధ్యతగా భావించి పార్టీ కోసం పనిచేయాలి అన్నారు.ఓబీసీ మోర్చా రాష్ట్ర సెల్ కో- కన్వీనర్ నడికుడి యాదగిరికి శాలువాతో,సన్మానించి బిజెపి నేతలు లందరూ నోరు తీపి చేశారు.ఓబీసీ మోర్చా రాష్ట్ర (%వీదీజ%) సెల్ కో- కన్వీనర్ గా నడికుడి యాదగిరిని ఎంపిక చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ అనిత ప్రభాకర్ రమాదేవి శ్రీనివాస్ సహాయ బిజెపి నాయకులు అందరు కలిసి నడికుడి కి ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన ఓబీసీ మోర్చా రాష్ట్ర సేల్ కో కన్వీనర్ మాట్లాడుతూ...... బీజేపీ నేతల అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. నా మీద నమ్మకంతో నాకు ఇచ్చిన పదవిని దుర్వినియోగం పరచకుండా ఎల్లవేళలా ప్రజలకు తోడుగా ఉంటూ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ....భవిష్యత్ లో ఆయన సేవలు పార్టీకి, ఈ ప్రాంతానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. పార్టీ సిద్ధాంతం, ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి పనులు, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు సారథ్యంలో మరింత కష్టపడి బీజేపీ అధికారంలోకి రావటానికి తనవంతు కృషి చేస్తారే నమ్మకంతో ఓబీసీ మోర్చా రాష్ట్ర సెల్ కో- కన్వీనర్ నడికుడి యాదగిరి ఎన్నిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పెద్దబావి సమర సింహారెడ్డి, కార్పొరేటర్ నిమ్మల శ్రీకాంత్ గౌడ్, ఇంద్రసేన, రేసునర్సింహారెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, చిత్రం శ్రీనివాస్, పోరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, జీఎస్ దొడ్డి మల్లికార్జున్, బీజేవైఎం అనిల్ గౌడ్, పెద్దబావి నాగనందీశ్వర్ రెడ్డి, మహేందర్, దేశపాక జగన్, రవికాంత్ గౌడ్, నర్సింగ్ యాదవ్ సహా మహిళామోర్చా నాయకురాలు నివేదిత, స్వప్న, అర్చన, బీజేపీ, బీజేవైయం నాయకులు పాల్గొని నడికుడి యాదగిరిని సన్మానించారు.

## పెంచిన పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్ధరలను తగ్గించాలి



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: జూలూరుపాడు సిపిఎం కార్యాలయంలో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేసిన సిపిఐ. సిపిఎం .సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ .మండల కార్యదర్శులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు. చీమల పాట్టి బిక్షం .ఎదులాపురం గోపాలరావు.. పెట్రోల్ డీజిల్ ధరలు పెంపు వామపక్ష పార్టీల పిలుపుమేరకు శనివారం జూలూరుపాడు సిపిఎం కార్యాలయంలో సిపిఐ. సిపిఎం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ పెట్టుబడిదారీ వర్గాలకు కొమ్ము కాస్తూ పెట్రోల్ డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేద మధ్య తరగతి వర్గాల ప్రజలపై భారం మోపుతున్నారని విమర్శించారు దేశవ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ ధరలు 6 వారాల వ్యవధిలో 24 సార్లు పెంచారని కరోనా కష్టకాలంలో ఉపాధి లేక విలవిలలాడుతున్న సామాన్య ప్రజలపై ధరలు పెంచటం నెత్తి మీద పిడుగు పడ్డట్టు ఉందని ఇకనైనా నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరారు కరోనా కష్టకాలంలో ఉపాధి కోల్పోయిన కార్మికులకు 7500 రూపాయలు 15 కేజీల బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఎస్కే నాగుల్ మీరా దేవినేని జనార్ధన్ గార్లపాటి వెంకటి గార్ల పా టీ పవన్ నరసింహారావు రాము కుక్కల బిక్షం తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అర్హులైన లబ్ధిదారులు అందరికీ ఇవ్వాలి వంగాల ఈశ్వర్



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు, జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: నెల్లికుదురు మండలం ఎస్సీ కార్పొరేషన్ రుణాలు కల్పిస్తున్న ఈ ప్రభుత్వం లబ్ధిదారులు అందరికీ రుణాలు ఇచ్చే విధంగా చూడాలని శనివారం రోజున మాదిగ జేఏసి యూత్ మండల అధ్యక్షుడు వంగాల ఈశ్వర్ ఎంపీడీఓ వేణుగోపాల్ కు వినతి పత్రం అందజేసి తదనంతరం ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామంలో 30 మంది లబ్ధిదారులు ఉంటే ఒక్క వ్యక్తికి మాత్రమే డ్రా పద్ధతి ద్వారా తీయడం జరుగుతుంది 29 మంది లబ్ధిదారులు కూడా నిరుపేద కుటుంబాలకు చెందిన వారే నని వంగాల ఈశ్వర్ మాదిగ జేఏసి మండల అధ్యక్షులు వాపోయారు ఈ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల గోర్లు, ముదిరాజులకు చేప పిల్లలు, గౌడ సోదరులకు పెన్షన్లు, అన్ని కులాలను ఆదుకుంటున్న ప్రభుత్వం ఎస్సీ కులాల ను కూడా ఇదే తరహాలో ఆదుకోవాలని కోరారు వచ్చే ఏడాది అయినా యూనిట్స్ పెంచాలని ఎస్సీ బడుగు బలహీన వర్గాల, నిరుపేద కుటుంబాలను కాపాడాలని కోరారు, ఈ కార్యక్రమంలో వంగాల ఈశ్వర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## సామాజిక వేత్త, రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల, జూన్ 19 (ప్రజా పాలన ప్రతినిధి):మనిషికి తల్లి జన్మనిస్తే .. రక్తదాత పునర్జన్మనందిస్తారని, రక్తదానం పై యువతలో అపోహలు నెలకొన్న సందర్భంలో యువతలో రక్తదానంపై అవగాహన కల్పించి కోరుట్ల పట్టణాన్ని రక్తదాతలకు నిలయంగా మార్చిన ప్రముఖ సంఘ సేవకులు, సామాజిక వేత్త కటుకం గణేష్ సేవలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.. రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని రక్తదాన ఉద్యమంలో కీలకంగా వ్యవహరిస్తున్న సామాజికవేత్త కటుకం గణేష్ ను కృష్ణారావు సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి పునర్జన్మనందించేది రక్తదానమేననీ, అలాంటి రక్తదాత ప్రాణదాతతో సమానమని, రక్తదాన అనుసంధానకర్తగా ఇదివరకు పలు ప్రభుత్వ, స్వచ్ఛంధ సంస్థల నుండి అవార్డులు, పురస్కారాలు స్వీకరించిన కటుకం గణేష్ సేవా రంగంలో అగ్రగామిగా నిలుస్తున్నారని కొనియాడారు..ఇప్పటికైనా యువత రక్తదానంపై అపోహలు వీడి స్వచ్ఛంధ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...



జగిత్యాల, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో జాతీయ యువనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు వద్ధూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ రాబోయే కాలంలో కాబోయె భావి భారత ప్రధాని అని నాయకులు జోస్యం చెప్పారు. పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజి మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ కౌన్సిలర్ అల్లాల రమేష్ రావు గారి జన్మదిన వేడుకలు కూడ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండ శంకర్ బండ భాస్కర్ రెడ్డి కల్లేపల్లి దుర్గయ్య నక్క జీవన్ గాజుల రాజేందర్ గుండ మధు చాందు బాయ్ గంగాధర్ శేఖర్ నేహల్ భూమ్ రెడ్డి బాపురెడ్డి రియాజ్ రాజు మధు కిషోర్ రాజశేఖర్ శేఖర్ హరీష్ భార్గవ్ మాన్విత్ సాకేత్ వినయ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీలో ప్రజాధనం దోపిడి

### సిమెంట్ లేకుండానే రహదారి నిర్మాణం



మధిర జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీలో అధికార పక్షం ప్రజా ధనాన్ని దోపిడీ చేస్తుందని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూరంశెట్టి కిషోర్ ఆరోపించారు. ఈరోజు 18వ వార్డులో సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నారని, ఆ ప్రాంత ప్రజలు తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే రోడ్డు నిర్మించే ప్రాంతానికి వెళ్లగా సిమెంటు లేకుండానే ఇసుక కంకర కలిపి సిమెంట్ రోడ్డు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని మున్సిపల్ ఏఈ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే వర్క్ ఇన్స్పెక్టర్ పంపించి నాసిరకం గా నిర్మించే పనులను నిలిపివేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్మిస్తున్న సైడ్ డ్రైన్లు, సిమెంట్ రోడ్లు, పరిశీలిస్తామని నాసిరకంగా నిర్మిస్తున్న రహదారులపై కలెక్టర్ను కలిసి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. నాసిరకంగా పనులు చేస్తున్న కాంట్రాక్టర్ కు బిల్లులు నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 18 వ డివిజన్ ఇంచార్జి రామిశెట్టి సత్యనారాయణ, మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు, షేక్ జాంహగీర్, జింకల కోటేశ్వరావు, చక్రి తదిత

## ఫారెస్ట్ అధికారుల ఆకస్మిక దాడులు



జన్నారం జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి జన్నారం ఫారెస్ట్ డివిజన్లోని మూడు రేంజ్ లకు సంబంధించిన తమ సిబ్బంది మరియు బేస్ క్యాంప్ వాచెస్ తో కల్పి సుమారు వందమంది తమ సిబ్బంది మండలంలోని చింతగూడ పుట్టి గూడ బొమ్మేనా బాదం పల్లి గ్రామాలలో శనివారం ఉదయం ఆకస్మిక దాడులు చేసినట్లు ఎఫ్ డి ఓ తెలిపారు, ఈ దాడులలో సుమారు 150000 విలువగల కలపను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు, ఈ అక్రమ కలప కు సంబంధించిన వ్యక్తులను గుర్తించి కేసులు నమోదు చేసి తదుపరి విచారణ చేపడతామన్నారు అదేవిధంగా కలప అక్రమ రవాణా మరియు వినియోగదారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు,

## రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం



జన్నారం జూన్ 19 పాలన ప్రతినిధి భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోర్లకుంట ప్రభుదాసు మాట్లాడుతూ రాహుల్ గాంధీ సేవలు ఆయన సలహాలు దేశానికి ఎంత అవసరం అని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు, అనంతరం పొంకల్ గ్రామానికి చెందిన బచ్చల నరసయ్య కరోనాతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పసి ఓ లా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి నాయకులు ఇమ్రాన్ ఇంద్రయ్య కరుణాకర్ తుమ్మల రమేష్ పాల్గొన్నారు

## అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎంపీపీ



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని నరసయ్య గూడెం గ్రామంలో శనివారం అండర్ డ్రైనేజీ పనులను ఎంపీపీ నూతి రమేష్ రాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాకిటి పద్మ అనంత రెడ్డి,సర్పంచ్ తుమ్మల దామోదర్,ఎంపిటిసి పసల జ్యోతి విజయ్నంద్,మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య వార్డ్ నెంబర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత



అనులోమ విలోమ ప్రాణాయామ ప్రతీ రోజు 5 నుండి 6 నిమిషాలు సరిగ్గా చేసినపుడు మానసిక ప్రశాంతత కలుగుటలో సహాయం చేయడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగిస్తుంది. మన రెండు నాసికా రంధ్రాలు లయబద్ధంగా రోజు వారీ స్థిర వ్యవధులలో చక్రీయంగా గాలిని తీసుకోవడం మరియు పనిచేయడం జరుగుతుంది. ఈ ప్రత్యామ్నాయ ప్రక్రియ 24 గంటలూ ఆరోగ్యవంతమైన వ్యక్తులలో చక్రీయంగా జరుగుతుంది, ఇది అనారోగ్యపాలైనవారిలో తారుమారు కావచ్చు. అనులోమ విలోమ యొక్క అభ్యానం ఈ లయను పునరుద్ధరించడానికి, సరిగా చేయటానికి మరియు సమతుల్యం చేయడానికి మరియు శరీరంలోని ప్రాణ యొక్క ప్రవాహాన్ని కూడా అందిస్తుంది. ఈ ప్రాణాయామ మీ ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుందో చర్చిద్దాం.

మెదడు కోసం: అనులోమ విలోమ అభ్యాసం అనేది మెదడు మీద ప్రశాంతత మరియు ఉపశమన ప్రభావాన్ని కలిగి ఉంటుంది, అందువలన వత్తిడిని నివారించడంలో సహాయపడుతుంది. ఇది జ్ఞానసంబంధిత పనితీరును మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది మరియు వయసు-సంబంధిత మెమరీ కోల్పోవడాన్ని నివారించడంలో సహాయపడవచ్చు.

చర్మం కోసం: అనులోమ విలోమ అభ్యానం వలన మొటిమలు మరియు చర్మ వ్యాధుల ప్రభావాన్ని తగ్గించడం ద్వారా మీ చర్మానికి ప్రయోజనాలు కలిగి ఉంటుంది.

కళ్ళు కోసం: అనులోమ విలోమ ప్రాణాయామ వలన కళ్ళకు రక్త ప్రవాహం పెంచడం ద్వారా దృష్టిసంబంధిత నష్టాన్ని నివారించి దృష్టి మరియు కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

గుండెకు: అనులోమ విలోమ అనేది రక్తపోటును తగ్గిస్తుంది మరియు గుండె సంబంధిత రుగ్మతల యొక్క మీ ప్రమాదాన్ని తగ్గించడం వలన కార్డియోప్రొటెక్టివ్ చర్యలు జరుగుటలో సహాయపడుతుంది.

ఊపిరితిత్తులకు: అనులోమ విలోమ అభ్యాసం ఊపిరితిత్తుల శ్వాసపై వ్యక్తి యొక్క నియంత్రణను పెంచుతుంది కాబట్టి, దాని అభ్యాసం చేయడం వలన ఆస్మా సంబంధిత ప్రభావాల నిర్వహణలో సహాయపడుతుంది. ఇది శరీరం యొక్క వెంటిలేషన్ పెంచుతుంది మరియు డైస్నోనోయా మరియు శ్వాసలో గురకను తగ్గిస్తుంది.

బరువు తగ్గడానికి: అనులోమ విలోమ సాధన చేయడం వలన బరువు తగ్గడం మరియు వశ్యత మెరుగుపరచడంలో సహాయపడుతుందని అధ్యయనాలు వెల్లడించాయి.

మహిళలకు: గర్భధారణ సమయంలో అనులోమ విలోమ సాధన ప్రసూతి సంబంధిత వ్యాకులతను తగ్గించడంలో సహాయపడుతుంది, ఇది చికిత్స చేయకపోతే ప్రసవానంతర భాగాన్ని విస్తరించే ధోరణిని కలిగి ఉంటుంది. గర్భిణీకాని స్త్రీలలో, ఈ టెక్నిక్ ఉపశమన లక్షణాలను తగ్గించడానికి సహాయపడుతుంది

## విజయమ్మ ఆధ్వర్యంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు



మధిర జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ అభివృద్ధిలా భాగంగా ఒకటో వార్డులో షేక్ అబ్బుస్అలి ఇంటి నుండి షేక్ జాన్ ఇంటి వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన ఒకటవ వార్డు కౌన్సిలర్ పగిడిపల్లి విజయమ్మ గారు. తమ బృందంతో కలిసి దగ్గరుండి పనులు పరిశీలిస్తున్న కౌన్సిలర్ విజయమ్మ గారుఒకటో వార్డు కౌన్సిలర్ పగిడిపల్లి విజయమ్మ గారు మాట్లాడుతూ ఒకటో వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దోర్నాల వెంకటరవి పగిడిపల్లి కాశీ రావు తదితరులు పాల్గొన్నారు

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి :సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా




మధిర జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: మధిర పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ జాతీయ సమితి పిలుపు మేరకు సిపిఐ, ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో శనివారం నాడు మధిర ఆర్ వి కాంప్లెక్స్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మధిర పట్టణ మండల కార్యదర్శి లు బెజవాడ రవి బాబు గారు వూట్ల కొండల్ రావు మాట్లాడుతూ. కేంద్రం పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచి ఏడాదిలో మూడు లక్షల కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపిందన్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని. కరోనా సంక్షోభంతో ప్రజలు జీవితం అస్తవ్యస్తంగా మారితే ఆదుకో కుండా భారాలు మోపడం సిగ్గుచేటని. ఒక నెలలోనే 25 సార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిన ఘనత బీజేపీకేదక్కుతుందన్నారు. తక్షణమే ప్రజలపై ప్రజలు పై భారం మోపకుండా పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ మండల సహాయ కార్యదర్శులు పెరుమలపల్లి ప్రకాశరావు చావ మురళీకృష్ణ ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ ఏఐటీయూసీ మధిర డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మంగళగిరి రామాంజనేయులు రంగు నాగకృష్ణ అన్నవరపు సత్యనారాయణ తలారి రమేష్ సిల్వర్ శీను %౦ఎ% కొండ ఆటో యూనియన్ ఏఐటీయూసీ నాయకులు చిట్టిబాబు రమేష్ కృష్ణ వెంకట్ శీను భద్రం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే కార్పొరేషన్ రుణాలు

జన్నారం జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి అర్హులకే ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేస్తామని ఎంపీడీవో అరుణ రాణి పేర్కొన్నారు, మండలంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి రుణాలు మంజూరు చేస్తామన్నారు, గ్రామసభల భాగంగా శనివారం జన్నారం గ్రామపంచాయతీలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన్నారం గ్రామపంచాయతీ సర్పంచ్ గంగాధర్ గౌడ్ లబ్ధిదారులు పాల్గొన్నారు,



## కల్యాణలక్ష్మిని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

**– వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ జూన్ 19 ప్రజాపాలన బ్యూరో : కూతురి వివాహం చేయడంలో ఆర్థిక చేయూత అందించేందుకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి గొప్ప పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కొనియాడారు. శనివారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో వికారాబాద్ మండలానికి సంబంధించిన లబ్ధిదారులకు రూ. 1,12,12,992 విలువ గల 112 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..స్వాతంత్ర్యానంతరం దేశంలో చాలా మంది ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులను చూశాం, కానీ ఏ ఒక్కరూ కూడా పేద కుటుంబాలలోని ఆడపిల్లల వివాహానికి ఆర్థిక సహాయం చేయాలని అనుకోలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే ఇటువంటి ఆలోచన చేసి ఒక ఆదర్శవంతమైన పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం అమలు చేయడంతో తెలంగాణలో పేద కుటుంబాలలో ఆర్థిక పరిస్థితి మారిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రకళ, జెడ్పీటీసీ ప్రమోదిని రెడ్డి, ఏఎంసి చైర్మన్ పాపగారి విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు కమాల్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు వెంకటయ్య, జనరల్ సెక్రెటరీ సత్తయ్య గౌడ్, సర్పంచులు బంటు ఆంజనేయులు ముదిరాజ్ ( సిద్దులూరు ), ఎల్లనోల్ల అంజయ్య ( ద్యాచారం ), ఆలంపల్లి తిరుపతిరెడ్డి ( మైలార్దేవ్పల్లి ), జైదుపల్లి ఉప సర్పంచ్ సురేష్ ముదిరాజ్, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



మధిర జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ మరియు మధిర శాసనసభ్యులు విక్రమార్క గారి ఆదేశాల ప్రకారం,, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, ఎంపీ మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, శ్రీ రాహుల్ గాంధీ గారి పుట్టినరోజు సందర్భంగా మధిర మండలంలో ఆంధ్ర సరిహద్దుల్లో , కరోనా సమయంలో వాలంటరీగా పనిచేస్తున్న, వారికే భోజనాలు పంపిణీ చేస్తున్న మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోకపోవడం వలన ప్రజలు, ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, ఎంతోమంది ప్రజలు కరోనా వ్యాధి బారినపడి అనారోగ్యంతో బాధపడుతున్నారని, అటువంటి వారిని గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ఆర్థిక సహాయం అందించాలని అలాగే లాక్డౌన్ సమయంలో ఎంతో మంది ప్రజలు పనులు లేక ఆర్థికంగా దెబ్బ తిన్నారని వారి అందరికి కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని అలాగే ప్రజల కూడా ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి సబ్బుతో గాని, శానిటైజర్ తో కాని శుభ్రంగా చేతులు కడుక్కోవాలిని, దూరం దూరంగా ఉండి కరోనా నిబంధనలు పాటించినట్లయితే వ్యాధి సోకదని వారన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దా రా బాలరాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తూమాటి నవీన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, అద్దంకి రవి కుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు, చిలువేరు బుచ్చి రామయ్య మాజీ సర్పంచులు, కర్నాటి రామారావు, బొమ్మ కంటి హరిబాబు, నాయకులు సూర్యదేవర కోటేశ్వర రావు, పారుపల్లి విజయ్ కుమార్ ఆవుల కిరణ్ , ఎస్కే జాంగిర్, మైలవరపు చక్రి, జింకల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## సాటి మనిషికి సహాయ పడటం అభినందనియం

**చిత్తారు నాగేశ్వరావు, చావా వేణుబాబు**




మధిర జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీఈ రోజు ఉదయం 8 గంటలకు మధిర పట్టణ%శీ% ఆజాద్ రోడ్డు లో ప్రముఖ సామజిక సేవకుడు మర ఆశ మిత్రలంకా కొండయ్య ఏర్పాటు చేసిన కరోనా లాక్ డౌన్ బాధితుల సహాయార్థం నిత్యావసర సరుకులు పంపిణికీముఖ్యఅతిధులు గా మార్కెట్ యార్డు ఛైర్మెన్ శ్రీ చిత్తారు నాగేశ్వరావు, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు శ్రీ చావా వేణుబాబు హాజరై నిరుపేదలు కరోనా బాధితులకు వారి చేతుల మీదుగా సరుకులు అందించారు. ఈ సరుకులను ఇంజనీరింగ్ విద్యార్థి కుల్దీప్ తన పాకెట్ మనీతో కరోనా లాక్ డౌన్ బాధితుల సహాయార్ధము నిత్య అవసర సరుకులు నిమిత్తం కొండయ్య కు అందచేయగా, ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా నాగేశ్వరావు వేణుబాబు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలనుండి ఆశ బాధితులకు, వితంతువులకు వ్యాధి బాధితులకు నెల నెల ఆధరణ కల్పించటం అభినందనీయం అని వారు అన్నారు. యవ్వన ప్రాయంలో దాత్రుత్వ స్వభావం కలిగిన కుల్దీప్ అనే విద్యార్థి కి వారు అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో రామ భక్త సీతయ్య కళా పరిషత్ సెక్రటరీ బాబురావుబాబ్ల పాల్గొని సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు లంకా కరుణ, %ూచీవీ% సంధ్య, శ్యామ్, గోపీ, సాయి, అంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు


| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోద మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోద మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టివిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## రాహుల్ గాంధీ జన్మ దినోత్సవ వేడుకలు



బాలపూర్, జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: భారత జాతీయ యూత్ కాంగ్రెస్ చైర్మన్ రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని, కరోనా కట్టడి చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. భారత జాతీయ యూత్ కాంగ్రెస్ చైర్మన్ ఎం.పీ రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలను రాష్ట్ర యువనాయకులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో సరూర్నగర్ మున్సిపల్ కార్యాలయం వద్ద పుట్టినరోజు వేడుకలు శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సిబ్బందికి, కర్మచారలకు, శానిటైజర్స్, మాస్కులు, పండ్లు అందజేశారు. అనంతరం దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..... యావత్ ప్రపంచాన్ని కరోనా మహమ్మారి గడగడలాడించిన, కానీ భారత్ లో మొదట లాక్ డౌన్ ఏర్పాటు చేయకపోవడం వల్ల కరోనా కట్టడి చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైందన్నారు. మనదేశంలో మృతి చెందిన సంఘటన తక్కువ ఉండేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్ సి సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, ఆర్ కె పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, సరూర్నగర్ డివిజన్ నాయకుల చిక్కుళ్ల శివ ప్రసాద్, గట్ల రవింద్ర, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నానావాల జ్ఞానేశ్వర్ యాదవ్, మైనారిటీ నాయకుడు ఇమ్రాన్ అలీ, ఆలేటి కిరణ్ కుమార్, ఎం ఎస్ యు ఐ రంజిత్, వినోద్ చారి, బొడ్డుపల్లి మహేందర్, పెద్దఊరే సైదులు, సంతోష్, కళ్యాణ్, శ్రీశైలం, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా చౌదరి యువసేన ఆధ్వర్యంలో మధిరలో రాహుల్ గాంధీ వేడుకలు



మధిర జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీ రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా రేణుకా చౌదరి యువసేన ఆధ్వర్యంలో మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ పేషెంట్లకు బ్రెడ్లు,పండ్లు, మస్కులు,పంపిణీ ఈ రోజుతెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎంపి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు మాజీ కేంద్రమంత్రి వర్యులు శ్రీ మతి రేణుకా చౌదరి గార్ల ఆదేశాలమేరకు అఖిలభారత కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ గారి పుట్టినరోజు సంద్భంగా మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో కారొనతో బాధపడుతున్న రోగులకు జువ్వాజి మిత్రబృందం వారు బ్రెడ్లు, పండ్లు, మస్కకు,పంపిణీ చేసారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడు రాహుల్ గాంది అన్నారు. గ్రామాల్లో పట్టణాల్లో కారొన ను నియంత్రించడం లో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని పెకొన్నరు.అలాగే గ్రామాల్లో కరోనా వాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సేవా కార్యక్రమాల్లో యువజన కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. %వ%ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి కర్లపుడి అప్పారావు, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దోర్నాల వెంకటరవి, మండల నాయకులు గురుబ్రహ్మం, జెల్లేపల్లి ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి , యూసఫ్ పాషా, జీవరత్నం, దోర్నాల కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్లు

## బిసి నోట్‌బుక్



అధ్యాయము - 2

## భారత రాజ్యాంగం ఆర్టికల్ 315

### కేంద్ర, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్లు

1) ఈ ఆర్టికల్‌లోని నిబంధనలకు లోబడి, కేంద్ర ప్రభుత్వానికి ఒక పబ్లిక్ సర్వీస్ కమిషన్, ప్రతి రాష్ట్రానికి ఒక్కొక్క రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉండాలి.

2) రెండూ లేక అంతకన్న ఎక్కువ రాష్ట్రాలు కలిసి సంయుక్తంగా ఒక పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేసుకొనుటకై ఒక అంగీకారానికి రావచ్చు. అందుకు సంబంధించి ఆయా రాష్ట్ర శాసనసభ (శాసనమండలి ఉన్నచో శాసనమండలి కూడా) తీర్మానం చేయాలి. అప్పుడు తదనుగుణంగా ఆ రాష్ట్రాలకు సంబంధించి సంయుక్త పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు అవకాశం కల్పిస్తూ పార్లమెంటు శాసనం చేస్తుంది.

3) పైన ఉదహరింపబడిన విధంగా పార్లమెంటు చేయు శాసనంలో సదరు సంయుక్త కమిషన్‌కు సంబంధించిన అనుబంధ అంశాలు కూడా పొందుపరచ బడి ఉండాలె.

4) ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం కోరితే యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ ఆ రాష్ట్ర ప్రభుత్వానికి కూడా రాష్ట్రపతి అనుమతితో తన సేవలనందించవచ్చు.

5) ఈ రాజ్యాంగంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లకు సంబంధించిన ప్రస్తావన వచ్చిన ప్రతి సందర్భం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లకు మాత్రమే వర్తిస్తుంది.

**వివరణ:** రాజకీయ రంగంలో ప్రాదేశిక నియోజకవర్గాల ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ రాజ్యాంగంలో మౌలికమైన మరో రెండు వ్యవస్థలు పరిపాలన అధికార యంత్రాం గంలో, న్యాయవ్యవస్థలో ప్రాదేశిక నియోజకవర్గాల ప్రాతినిధ్యం లేదు. సమస్థ మౌలిక రంగాల్లో ప్రాదేశిక నియోజకవర్గాల ప్రాతినిధ్యం ఉన్నప్పుడే భారత రాజ్యాంగం మూడు ప్రధాన స్తంభాలపై నిలబెట్టిన క్రమం సరిగ్గా సాగుతుంది. లేనియెడల రాజకీయ ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ మిగతా రెండు వ్యవస్థల్లో ప్రజాప్రతినిధ్యం, ప్రాదేశిక ప్రాతినిధ్యం లేకపోవడం అనేక అసమానతలకు, సంఘర్షణలకు దారి తీస్తుంది.

**రిజర్వేషన్ల కేటగిరీ కోసం ప్రత్యేక నియామకాల వ్యవస్థ:**
50 శాతం రిజర్వేషన్ల కోసం ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేయడం అవసరం. నీట్ వలె పరీక్ష ఒక్కటైనప్పటికీ నియామకాలు ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జరిగినప్పుడు ఖాళీలు సక్రమంగా నింపబడతాయి.

ఆదేశిక, నిర్దేశిక వర్గాల వారీగా ప్రతి పార్లమెంటు నియోజిక వర్గం పరిగణించి ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. స్పెషల్ ఆఫీసరు, బ్యాంకు, రైల్వే ప్రభుత్వ రంగ పరిశ్రమల అధికారులు, నిపుణులు ఎంపిక చేయబడాలి. తద్వారా దేశంలోని అన్ని ప్రాంతాల నుండి సమాన ప్రాతినిధ్యం, సమాన భాగస్వామ్యం లభిస్తుంది. సమాజం సమానంగా అభివృద్ధిలో ముందుకు సాగుతుంది.

## భారత రాజ్యాంగం ఆర్టికల్ 323ఎ

### అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్

1) భారతదేశంలో కేంద్ర ప్రభుత్వ లేక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సర్వీసులలో నియామకాలు, ఉద్యోగ నిబంధనలకు సంబంధించిన ఫిర్యాదులను, వివాదాలను విచారించి తీర్మానించు నిమిత్తం పరిపాలనా సంబంధిత న్యాయస్థానాలను పార్లమెంటు శాసనం ద్వారా ఏర్పాటు చేయవచ్చు. వీటిని అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్ (Administrative Tribunals) అంటారు. స్తానిక సంస్థలు, ఇతర అథారిటీలు, ప్రభుత్వ కార్పోరేషన్లు లేక ప్రభుత్వం చేత నియంత్రించబడే కార్పోరేషన్లకు కూడా ట్రిబ్యునల్స్ వర్తిస్తాయి.

2) క్లాజు(1) ద్వారా పార్లమెంటు ఈ క్రింది విధంగా వ్యవహరించవచ్చు.

ఎ) కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఒక అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్, ప్రతి రాష్ట్రానికి రెండు అంతకన్న ఎక్కువ రాష్ట్రాలకు ఒక్కొక్కటి చొప్పున విడివిడిగా అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయవచ్చు.

బి) ఆయా ట్రిబ్యునల్స్ విచారణాధికార పరిధి, అధికారాలను నిర్దేశించి స్పష్టం చేయవచ్చు. (కోర్టు ధిక్కారనేరాలకు శిక్ష విధించు అధికారములతో సహా)

సి) లిమిటేషన్, సాక్ష్య సేకరణల నిబంధనలతో సహా ట్రిబ్యునల్స్ యొక్క పని విధానానికి సంబంధించిన నిబంధనలను రూపొందించవచ్చు.

డి) 236వ ఆర్టికల్ క్రింద సుప్రీంకోర్టుకు గల అధికారాలు మినహాయించి, క్లాజు(1)లో ఉదహరింపబడిన వివాదాలను విచారించే అధికారం న్యాయ స్థానాలకు లేకుండా చేయవచ్చు.

ఇ) ట్రిబ్యునల్ ఏర్పాటు కాకముందు వివిధ న్యాయస్థానాలలో నిల్వ ఉన్న కేసులను, వివాదాలను (క్లాజు(1)లో ఉదహరింపబడినవి) సంబంధిత ట్రిబ్యునల్స్‌కు బదలాయింపుకు అవకాశమిస్తూ ఉత్తర్వులు జారీ చేయవచ్చు.

ఎఫ్) 271-(ఎ) ఆర్టికల్‌లోని క్లాజు(3) క్రింద రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వు లను రద్దు చేయవచ్చు. లేక సవరించవచ్చు.

జి) అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్ సమర్ధవంతంగా పనిచేయుటకు, ట్రిబ్యునల్ ఉత్తర్వులను సరిగా అమలు చేయుటకు అవసరమైన అనుబంధ నిబంధన లను ఫీజులకు సంబంధించిన నిబంధనలతో సహా రూపొందించవచ్చు.

3) ఈ రాజ్యాంగంలోని ఇతర నిబంధనలుగాని లేక ప్రస్తుతం అమలులోనున్న మరే ఇతర శాసనాలలోని నిబంధనలు గాని ఈ ఆర్టికల్‌లోని అంశాలను నియంత్రించవు, ప్రభావితం చేయవు.

**వివరణ:** 1976లో 42వ రాజ్యాంగ సవరణ సమయంలో ట్రిబ్యునల్స్‌కు సంబంధించిన ప్రత్యేక విభాగం 14ఎ అదనంగా చేర్చబడింది. జనతా పార్టీ ప్రభుత్వం 1977లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా 42వ రాజ్యాంగ సవరణలోని అప్రజాస్వామిక క్లాజులను తొలగించి ట్రిబ్యునల్స్‌ను కొనసాగించడం జరిగింది. వీటివల్ల న్యాయ స్థానాలపై భారం బాగా తగ్గింది. ట్రిబ్యునల్స్ సమాంతరంగా ఏర్పాటు చేసిన న్యాయ వ్యవస్థ. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్ చట్టం 1985 ద్వారా పలు ట్రిబ్యునల్స్ ఏర్పాటు అయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివాదాలను ఈ ట్రిబ్యునల్స్ విచారిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యూనల్స్‌ను కూడా పార్లమెంటు ఏర్పాటు చేస్తుంది. రాష్ట్ర శాసనసభ ఏర్పాటు చేయదు. ఇన్‌కంటాక్స్ ట్రిబ్యునల్, సేల్స్‌ట్యాక్స్ ట్రిబ్యునల్స్, భూసంస్కరణల ట్రిబ్యునల్స్, బ్యాంకు ట్రిబ్యునల్స్ వంటివి ఎన్నో ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేయడానికి ఈ ఆర్టికల్ ద్వారా సాధ్యపడింది. వినియోగదారుల ఫోరం కూడా ఇలాంటిదే.

**ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్‌లకు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్‌కు ఉన్న అధికారాలను ఆర్టికల్స్‌ను వర్తింపజేయడం.**

ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్లను అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు ఉన్న అధికారాలను, ఆర్టికల్స్‌ను వర్తింపజేయడం ద్వారా రిజర్వేషన్లను అతిక్రమించిన వారిపై శిక్షలు విధించవచ్చు. విద్య, ఉద్యోగ రంగాల్లో, ప్రమోషన్లలో, ప్రభుత్వ, ప్రయివేటు, ప్రభుత్వ రంగ సంస్థలలో నియామకాలలో రిజర్వేషన్లు అమలు జరపడంపై బీసీ, ఎస్సీ, ఎస్టీ కేంద్ర, రాష్ట్ర కమిషన్లు మానిటరింగ్ వ్యవస్థగా, న్యాయవ్యవస్థగా, స్వతంత్ర వ్యవస్థగా కొనసాగడానికి ఇది ఎంతో ఉపకరిస్తుంది. అలాగే ప్రభుత్వ, ప్రయివేటు తదితర విద్యా, ఉద్యోగ, సైనిక, వైజ్ఞానిక రంగాల్లో ప్రత్యేక శిక్షణ, రెసిడెన్షియల్ స్కూళ్ళు, కాలేజీల నిర్వహణ, బీసీ, ఎస్సీ, ఎస్టీ కమిషన్ల అధికార పరిధిలోకి తేవడం ద్వారా మరింత విస్తృతంగా ఆయా సామాజిక వర్గాలకు ప్రయోజనాలు చేకూరతాయి. సమస్థ జ్యుడిషియల్ అధికారాలు ఆయా సామాజిక వర్గాలకు సంబంధించిన అంశాల్లో, ఆయా కమిషన్లకు ఉండడం అవసరం. సమాచార హక్కు చట్టం, వినియోగదారుల చట్టం, అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ అత్యాచార నిరోధక చట్టాలకు సంబంధించిన ఆర్టికల్స్ విధివిధానాలు, హైకోర్టు, సుప్రీంకోర్టులకు సంబంధించిన సమస్థ అధికారాలు, పరిధి ఆయా బీసీ, ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లు విస్తరించడం ద్వారా సామాజిక న్యాయం, సామాజిక మార్పు, సబ్ ప్లాన్‌ల ఏర్పాటు, నిర్వహణ, రిజర్వేషన్ల సక్రమ అమలు, ప్రత్యేక విశ్వవిద్యాలయాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, కాలేజీలు, ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్లు, విద్యాలయాలు, ఆయా కమిషన్ల నేతృత్వంలో ఏర్పాటు చేయడం ద్వారా 75 శాతం జనాభా గల ఈ సామాజిక వర్గాలకు సరియైన ప్రాతినిధ్యం, న్యాయం, సత్వరంగా అందుతుంది.

**ఆర్టికల్ 324: ఎన్నికల కమిషన్ అధికారాలు**

**ఆర్టికల్ 325: ఓటర్ల జాబితా అందరికీ ఒకటే**

పార్లమెంటు ఉభయసభల ఎన్నికలకు, రాష్ట్ర శాసనసభల ఎన్నికలకు సంబంధించిన ప్రాదేశిక నియోజకవర్గాలన్నిటికీ ఒకే ఓటరు జాబితా ఉంటుంది. మతం, కులం, జాతి, లింగం అనే కారణాలపై తమ పేర్లను ప్రత్యేక ఓటరు జాబితాలో చేర్చవలసింది అని కోరే హక్కు ఎవరికీ లేదు. 1988 వరకు 21 సంవత్సరాలు వయో పరిమితిగా ఓటు హక్కు ఉండేది. 1988లో 61వ రాజ్యాంగ సవరణలో వయో పరిమితిని 18 సంవత్సరాలకు తగ్గించడం జరిగింది.

**ఆర్టికల్ 326: వయోజన ఓటు హక్కు**

మొదట 21 సంవత్సరాలు నుండి వయోజన ఓటు హక్కు ఉండేది. 61 రాజ్యాంగ సవరణ ద్వారా 1988లో వయోజన ఓటు హక్కును 18 సంవత్సరాల వయస్సు నుండి కల్పించడం జరిగింది.

**ఆర్టికల్ 327: చట్టసభలకు, ఎన్నికలకు సంబంధించి పార్లమెంటు అధికారాలు:**

**ఆర్టికల్ 328: ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర శాసనసభల అధికారాలు:**

**ఆర్టికల్ 329: న్యాయస్థానాల జోక్యంపై ఆంక్షలు:**

రాజ్యాంగంలో ఏమి పేర్కొన్నప్పటికీ ఎన్నికల విషయంలో న్యాయస్థానాల జోక్యానికి పరిమితి ఉంటుంది.

ఎ) ప్రాదేశిక నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి శాసనాల చట్టభద్రత, నియోజకవర్గాల సీట్ల కేటాయింపుకు సంబంధించిన శాసనాలు (327, 328) ఆర్టికల్స్ పరిధిలో చేయబడిన వాటిని, రాజ్యాంగ భద్రతను న్యాయస్థానాల్లో ప్రశ్నించరాదు.

**వివరణ:** ఎన్నికల వివాదాల విచారణకు ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేయాలని క్లాజు(బి) తెలుపుతుంది. ఇలాంటి క్లాజు కూడా బీసీ, ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు అధికారాలను అనువర్తింపజేయడం అవసరం.

**ఆర్టికల్ 329(ఎ): ప్రధానమంత్రి, లోక్‌సభ స్పీకర్ ఎన్నికలకు సంబంధించినవి:**

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

## మొండితోక సుధాకర్ రావు తండ్రి దశదిన కర్మ కార్యక్రమంనికి హాజరైన తుమ్మల

మధిర జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీ మధిరఇటీవలే స్వర్గస్తులైన స్వాతంత్ర్య సమరయోధులు విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులుశ్రీ మొండితోక ప్రేమనందం గారి దశ దిన కర్మ కు హాజరై వారి చిత్ర పటం కు %ు=ా% నాయకులు మొండితోక సుధాకర్ రావు ఇంటి వద్ద నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన మాజీ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసిరెడ్డిరామనాథం , పుతుంబాక కృష్ణ ప్రసాద్ గడ్డం శ్రీను ,అయితం వెంకటేశ్వర్లుర, చెరుకూరి నాగార్జున , రావు కోటేశ్వరరావు , మాదాల రామారావు , దొండపాటి కృష్ణమూర్తి , యన్నం కోటేశ్వరరావు దనిశెట్టి కోటేశ్వరరావు, గద్దల వెంకటేశ్వరరావు వింజమురి ప్రేమనందం ర, సాయి ప్రణీత్, మోదుగు బాబు, రాజీవ్, గట్టిగుండే చంటి తడిదరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు అండగా వైయస్ షర్మిల పార్టీ

**వైయస్ షర్మిల పార్టీ జిల్లా నాయకులు శీలం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు నిత్యవసర సరుకులు పంపిణీ**

మధిర జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మున్సిపాలిటీకరోనా సంక్షోభంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మధిర వర్కింగ్ జర్నలిస్టులకు వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు మరియదాసు ఆర్థిక సహకారంతో ఏర్పాటుచేసిన 11 రకాల నిత్యావసర సరుకులను భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకట రెడ్డి చేతులమీదుగా శనివారం స్థానిక భరత్ విద్యా సంస్థల్లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల అభ్యున్నతి కోసమే వైయస్సార్ షర్మిల పార్టీ ఏర్పాటు జరుగుతుందని వారు తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను మరిచారు. ఇప్పటికైనా అర్హులైన జర్నలిస్టులకు డబల్ బెడ్రూమ్ ఇల్లు, అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మధిర ప్రెస్ క్లబ్ కార్యదర్శి జివి, గౌరవ అధ్యక్షులు శ్రీరామోజు యోగేష్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో జర్నలిస్టులకు నిత్యావసర సరుకులు, అందించిన శీలం వెంకటరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులు అయిలూరి ఉమామహేశ్వర రెడ్డి దేవంబోట్ల శ్రీనివాసరావు షేక్ మస్తాన్ పాషా నాగబాబు మధిర ప్రెస్ క్లబ్ సభ్యులు పసుపులేటి శ్రీనివాసరావు సీతారాములు మధు శ్రీధర్ పాల్గొన్నారు.








## సిఐ ను కలిసిన మాజీ పోలీస్ సంఘం ఉపాధ్యక్షుడు గోవిందరావు

అమీర్ పేట్, జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి:ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న సంజీవ రెడ్డి నగర్ పోలీస్ స్టేషన్ ఇటీవల ప్రారంభం కావడంతో పోలీస్ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు గోవింద్ రావు ఇన్స్పెక్టర్ సైదులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ కు వెల్లి సీఐ ను కలిశారు. ఎంతోకాలంగా ప్రైవేటు భవనంలో కొనసాగుతున్న ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చొరవతో సొంత స్థలంలో అధునాతన సౌకర్యాలతో నిర్మించారు. సంతోషంగా ఉందని అన్నారు. వివిధ కారణాలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే వారికి నూతన భవనం ఎంతో సౌకర్యంగా ఉంటుందని అన్నారు.



# స్పెషల్ ఫ్లైట్లో రజనీకాంత్



సూపర్ స్టార్ రజనీకాంత్ అమెరికా బయల్దేరారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక విమానంలో శనివారం ఉదయం ప్రయాణమయ్యారు. రెగ్యులర్ మెడికల్ చెకప్ కోసమే రజనీ యూఎస్ వెళ్లినట్టు తెలుస్తోంది. 14 సీట్ల కెపాసిటీ కలిగిన విమానం చెన్నై విమానాశ్రయం నుంచి గాల్లోకి ఎగిరింది.ప్రస్తుత కరోనా కండీషన్లో విదేశీ ప్రయాణాలపై ఆంక్షలు ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక విమానంలో బయల్దేరారు. యూఎస్ వెళ్లడానికి కొన్ని రోజుల కిందటే సిద్ధమైన రజనీ.. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి కోసం వేచిఉన్నట్టు సమాచారం. పర్మిషన్ వచ్చినందువల్ల ఇవాళ ప్రయాణమైనట్టు తెలుస్తోంది. 2016 మే నెలలో అమెరికాలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు రజనీ. ఆ తర్వాత ప్రతీ సంవత్సరం రెగ్యులర్ చెకప్ కోసం వెళ్తున్నారు. ఇప్పుడు కూడా ఇదేవిధంగా బయల్దేరినట్టు తెలుస్తోంది. ఇవాళ వెళ్లిన తలైవా.. తిరిగి జులై 8న ఇండియా రానున్నారు.ఇప్పటికే.. అల్లుడు ధనుష్ కూతురు అమెరికాలో ఉన్నారు. ఓ హాలీవుడ్ చిత్రంలో ధనుష్ నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అక్కడికి వెళ్తున్న రజనీ.. హెల్త్ చెకప్ తర్వాత కొన్ని రోజులు అక్కడే ఉండి రిలాక్స్ అయిన తర్వాత తిరిగి రానున్నారు.ఇదిలాఉండగా.. రజనీ అప్ కమింగ్ మూవీ 'అన్నాత్తే' ఆల్మోస్ట్ పూర్తయింది. ఇందులో రజనీ పార్ట్ మొత్తం కంప్లీట్ అయ్యింది. కొంత భాగమే బ్యాలెన్స్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని వచ్చే దీపావళి సందర్భంగా రిలీజ్ చేయబోతున్నారు.

# 'మహర్షి' 10వ సారికి అరుదైన ఘనత



సూపర్ స్టార్ మహేష్ బాబు.. వంశీ పైడిపల్లి కాంబోలో వచ్చిన చిత్రం మహర్షి. మహేష్ బాబుకు ఇది 25వ సినిమా అవ్వడంతో ప్రత్యేకంగా ఉండాలని మొదటి నుండి అభిమానులు కోరుకున్నారు. అన్నట్లుగానే వంశీ పైడిపల్లి ఒక మంచి సబ్జెక్ట్ తో మహర్షి సినిమాను తెరకెక్కించాడు. 2019 లో వచ్చిన మహర్షి సినిమా మంచి రెస్పాన్స్ ను దక్కించుకోవడంతో పాటు ఇటీవల ప్రకటించిన జాతీయ అవార్డుల జాబితాలో కూడా నిలిచింది. మహర్షి సినిమా ను ఇప్పటికే జెమిని టీవీలో పలు సార్లు టెలికాస్ట్ చేశారు. ఇటీవల పదవ సారి జెమిని వారు మహర్షి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు.మహర్షి సినిమా 10వ సారి టెలికాస్ట్ కు దాదాపుగా 8 రేటింగ్ రావడం అందరికి ఆశ్చర్యం కలిగిస్తుంది. 9వ సారి కేవలం 5 రేటింగ్ వచ్చింది. అంతకు ముందు కూడా పెద్దగా రేటింగ్ వచ్చింది లేదు. కాని పదవ సారికి ఈ స్థాయి రేటింగ్ రావడం రికార్డుగా చెప్పుకోవచ్చు. ఇన్ని సార్లు టెలికాస్ట్ అయిన తర్వాత కూడా మళ్లీ అంత మంది చూడటం అరుదైన ఘటనగా చెప్పుకొవచ్చు. మహర్షి సినిమా పదవ సారి టెలికాస్ట్ అయిన సమయంలో ఇతర ఛానెల్స్ లో మంచి సినిమాలు ఏమీ లేక పోవడం ఒక కారణం కాగా మహర్షి సినిమాకు ఆ స్టామినా ఉందంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.మహేష్ బాబు మహర్షి రేటింగ్ ను ప్రస్తుతం అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్డింగ్ చేస్తున్నారు. ఇక మహేష్ బాబు ప్రస్తుతం పరశురామ్ దర్శకత్వంలో సర్కారు వారి పాట చిత్రం చేస్తున్నాడు. సర్కారు వారి పాటతో పాటు మరో వైపు త్రివిక్రమ్ మూవీ కూడా చేసేందుకు సిద్దం అవుతున్నాడు. మహేష్ బాబు గత చిత్రాలు అతడు.. ఖలేజా ఇంకా పలు సినిమాలు కూడా బుల్లి తెరపై ఇలాంటి ఎన్నో రికార్డులను దక్కించుకున్నాయి. బుల్లి తెర పై మహేష్ బాబు ప్రతి సినిమా కూడా చాలా స్పెషల్ గా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

# రౌడీ స్టార్ 'లైగర్' తో పాటు మరో మూడు కూడా!




విజయ్ దేవరకొండ ప్రస్తుతం పూరి జగన్నాద్ దర్శకత్వంలో లైగర్ సినిమా లో నటిస్తున్నాడు. గత ఏడాది కాలంగా లైగర్ సినిమా కరోనా కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. వచ్చే ఏడాది వరకు లైగర్ సినిమా వచ్చే దాఖలాలు కనిపించడం లేదు. పరిస్థితులు కాస్త కుదుట పడితే సినిమా రెగ్యులర్ షూటింగ్ ను పునః ప్రారంభించేందుకు పూరి వెయిట్ చేస్తున్నాడు. ఈ గ్యాప్ లో విజయ్ దేవరకొండ వరుసగా సినిమా లకు కమిట్ అవుతూనే ఉన్నాడు. లైగర్ సినిమా ప్రారంభం అయిన సమయంలోనే విజయ్ దేవరకొండ.. శివ నిర్వానల కాంబోలో సినిమా అధికారిక ప్రకటన వచ్చింది.అన్ని సవ్యంగా జరిగి ఉంటే టక్ జగదీష్ తర్వాత వెంటనే విజయ్ దేవరకొండతో శివ నిర్వాన సినిమా మొదలు పెట్టేవాడు. కాని షూటింగ్ లు అర్థాంతరంగా నిలిచి పోవడంతో ఇప్పటి వరకు శివ నిర్వాన మరియు విజయ్ దేవరకొండల మూవీ పట్టాలెక్కలేదు. కాస్త ఆలస్యంగా అయినా వీరి కాంబో మూవీ పట్టాలెక్కే అవకాశం ఉంది. ఇక విజయ్ దేవరకొండ మరియు సుకుమార్ల మూవీ కూడా అధికారిక ప్రకటన వచ్చింది. పుష్ప పార్ట్ 1 తర్వాత విజయ్ దేవరకొండతో సుకుమార్ మూవీ ఉంటుందనే వార్తలు వస్తున్నాయి.లైగర్.. శివ నిర్వాన మూవీ ఇంకా సుకుమార్ ల మూవీ తో పాటు మరో సినిమా కు కూడా విజయ్ దేవరకొండ ఓకే చెప్పాడనే వార్తలు వస్తున్నాయి. జెర్సీ సినిమా తో జాతీయ అవార్డును దక్కించుకున్న దర్శకుడు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ మూవీ తెరకెక్కబోతుందట. ఇటీవలే గౌతమ్ తిన్ననూరి చెప్పిన కథకు విజయ్ ఓకే చెప్పాడని.. మొదటి మూడు సినిమాలు పూర్తి అయిన వెంటనే ఈ సినిమాను మొదలు పెట్టే అవకాశం ఉందంటున్నారు. వచ్చే ఏడాదిలో గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ మూవీ ఉంటుందని తెలుస్తోంది.

# ఆఫీస్ స్టాఫ్ తో క్యారమ్స్ ఆడుతున్న అల్లు వారబ్బాయి..!





యంగ్ హీరో అల్లు శిరీష్ సోషల్ మీడియాలో బాగా యాక్టీవ్ గా ఉంటారు. సినిమాలకు సంబంధించిన అప్డేట్స్ తోపాటుగా పర్సనల్ విషయాలను కూడా షేర్ చేస్తూ అభిమానులను ఉత్సాహపరుస్తుంటాడు. ఈ క్రమంలో తాజాగా తన ఆఫీస్ స్టాఫ్ తో కలిసి క్యారమ్స్ ఆడుతున్న ఫోటోని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి అందరి హృదయాలను గెలుచుకున్నాడు.అల్లు శిరీష్ ప్రతి రోజు తన వర్క్ కంప్లీట్ అయిన తర్వాత ఏమి చేస్తాడనే విషయాన్ని శుక్రవారం ఇన్స్టాగ్రామ్ స్టోరీ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తన ఆఫీస్ సిబ్బందితో కలిసి క్యారమ్ బోర్డ్ ఆడుతున్న ఫోటోని శిరీష్ షేర్ చేశారు. "పనులు పూర్తయిన తర్వాత నా ఆఫీస్ లో నేను ఇదే చేస్తాను" అని దీనికి క్యాప్షన్ పెట్టాడు. 'ఇది బెస్ట్ మల్టీప్లేయర్ గేమ్' అని రాసుకొచ్చాడు.ఇకపోతే అల్లు శిరీష్ ఇటీవలే "ప్రేమ కాదంట" అనే తన 6వ చిత్రాన్ని ప్రకటించారు. రాకేష్ శశి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇది లవ్ అండ్ లివింగ్ రిలేషన్ షిప్ నేపథ్యంలో రూపొందే న్యూ ఏజ్ రొమాంటిక్ ఎంటర్టైనర్ అని తెలుస్తోంది. ఇందులో శిరీష్ సిక్స్ ప్యాక్ బాడీతో కనిపించనున్నాడు. ఇప్పటికే విడుదలైన రొమాంటిక్ ప్రీ లుక్ పోస్టర్స్ – ఫస్ట్ లుక్ మంచి స్పందన తెచ్చుకున్నాయి. అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై బన్నీ వాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# రెండు పెగ్గులు వేసి నటించిన సూపర్ స్టార్



బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ తన సినిమాల పట్ల ఎంత శ్రద్ద తీసుకుంటాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పదుల కేజీల బరువు తగ్గడం.. పెరగడం నుండి మొదలుకుని లుక్ వరకు నెలలకు నెలలు వర్కౌట్ లు హోం వర్క్ లు చేసి మరీ సినిమాలు చేస్తూ ఉంటాడు. అంతగా కష్టపడుతాడు కనుక అమీర్ ఖాన్ సూపర్ స్టార్ అయ్యాడు అనడంలో సందేహం లేదు. వరుస సక్సెస్ లతో దూసుకు పోతున్న అమీర్ ఖాన్ బాలీవుడ్ కు వంద కోట్ల ను పరిచయం చేశాడు. ఆ తర్వాత కూడా వరుసగా వందల కోట్ల సినిమాలను కూడా అందించాడు. ఈయన నటించిన దంగల్ సినిమా బాహుబలి 2 ను మించి వసూళ్లు రాబట్టింది.పాత్ర కోసం అమీర్ ఖాన్ పడే తాపత్రయం ఎలాంటిదో ఈ చిన్న సంఘటన ఆధారంగా తెలుసుకోవచ్చు. దిగ్గజ దర్శకుడు రాజ్ కుమార్ హిరాని దర్శకత్వంలో రూపొందిన త్రి ఇడియట్స్ సినిమా లో అమీర్ ఖాన్ నటించాడు. ఆ సినిమాలోని ఇద్దరు స్నేహితులతో కలిసి హీరో పాత్ర తాగే సన్నివేశం ఉంటుంది. ఆ సమయంలో అమీర్ ఖాన్ నిజంగా తాగి యాక్టింగ్ చేయాలనుకున్నాడు. అందుకు చిత్ర యూనిట్ సభ్యులు మరియు దర్శకుడు రాజ్ కుమార్ హిరాని కూడా అంగీకరించలేదు. నార్మల్ గా నటిస్తే చాలు అంతగా అవసరం లేదు అన్నట్లుగా సూచించాడట.కాని అమీర్ ఖాన్ మాత్రం తాగి నటించాడట. రెండు పెగ్గులు తాగి ఆ తర్వాత ఆ సన్నివేశంలో అమీర్ ఖాన్ నటించాడట. ఆ సన్నివేశం చాలా బాగా పండింది. సినిమా ఎంతటి సక్సెస్ అయ్యిందో తెల్సిందే. దాదాపుగా 500 కోట్లకు పైగా వసూళ్లను అప్పట్లోనే ఈ సినిమా రాబట్టింది. ఇప్పటికి కూడా బుల్లి తెర మరియు ఓటీటీ వేదికగా ఈ సినిమాను జనాలు ఎంజాయ్ చేస్తున్నారు అంటే అది కేవలం అమీర్ ఖాన్ నటన ప్రతిభ అనడంలో సందేహం లేదు.

# ఇటలీ వీధుల్లో 'ఖిలాడి' అదిరిపోయే ఛేజింగ్ సీక్వెన్స్..!



క్రాక్' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న మాస్ మహారాజా రవితేజ.. ఇప్పుడు రెట్టింపు ఉత్సాహంతో "ఖిలాడి" చిత్రానికి వర్క్ చేస్తున్నారు. 'రాక్షసుడు' ఫేమ్ రమేష్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రంలో రవితేజ డ్యూయల్ రోల్ పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ – ఫస్ట్ గ్లిమ్స్ – టీజర్ మంచి స్పందన తెచ్చుకోవడమే కాకుండా.. ఇదొక హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ అనే విషయాన్ని స్పష్టం చేసాయి.సౌత్ ఇండస్ట్రీలోని నలుగురు టాప్ ఫైట్ మాస్టర్లు రామ్–లక్ష్మణ్ మరియు అన్బు–అరివు మాస్టర్స్ 'ఖిలాడి' చిత్రానికి యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. చిత్ర యూనిట్ కరోనా సెకండ్ వేవ్ ప్రభావానికి ముందు ఇటలీలో భారీ యాక్షన్ సీక్వెన్సెస్ షూట్ చేసి తిరిగొచ్చారు. హై ఇంటెన్సిటీ యాక్షన్ ఎలివేటెడ్ లొకేషన్స్ లో పవర్ ఫుల్ యాక్షన్ సీన్స్ ని ట్రెయిన్డ్ హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్స్ తో చిత్రీకరించారని తెలుస్తోంది.తాజాగా 'ఖిలాడి' ఇటలీ షెడ్యూల్ లో షూట్ చేసిన యాక్షన్ సీన్ కు సంబంధించిన ఓ చిన్న వీడియో క్లిప్ ను చిత్ర బృందం సోషల్ మీడియాలో షేర్ చేశారు. రవితేజ పాల్గొన్న ఈ బైక్ ఛేజింగ్ సీక్వెన్స్ క్లిప్ చూస్తే ఇందులో హాలీవుడ్ స్థాయి యాక్షన్ ని చూడబోతున్నామని అర్థం అవుతోంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.కాగా 'ఖిలాడి' చిత్రంలో రవితేజ సరసన మీనాక్షి చౌధరి – డింపుల్ హయతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. యాక్షన్ హీరో అర్జున్ కీలక పాత్రలో కనిపిస్తుండగా.. అనసూయ – ముఖేష్ రుషి – వెన్నెల కిషోర్ – రావు రమేష్ – మురళీ శర్మ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నారు. సుజిత్ వాసుదేవ్ మరియు జి.కె. విష్ణు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. పెన్ స్టూడియోస్ జయంతీలాల్ గడ సమర్పణలో హవీష్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సత్యనారాయణ కోనేరు ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.

# శేఖర్ కమ్ముల సార్ తో పనిచేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది: ధనుష్




పాన్ ఇండియా స్టార్ ధనుష్ – సెన్సిబుల్ అండ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల కాంబినేషన్ లో ఓ ప్రాజెక్ట్ తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఇద్దరు జాతీయ అవార్డు గ్రహీతలు కలిసి వర్క్ చేయనున్న ఈ చిత్రాన్ని సోనాలి నారంగ్ సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై రూపొందించనున్నారు. నారాయణ్ దాస్ నారంగ్ – పి.రామ్మోహన్ రావు నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. దివంగత సునీతా నారంగ్ జయంతి సందర్భంగా నిన్న శుక్రవారం అధికారికంగా ఈ చిత్రాన్ని ప్రకటించారు. త్రిభాషా చిత్రంగా తెలుగు తమిళం హిందీలో భారీ స్థాయిలో తెరకెక్కనుందని చిత్ర నిర్మాణ సంస్థ తెలిపింది.ధనుష్ – శేఖర్ కమ్ముల అరుదైన కాంబోలో క్రేజీ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రకటన రావడంతో నిన్నటి నించి ఫిలిం సర్కిల్స్ లో సోషల్ మీడియాలో ఇదే హాట్ టాపిక్ అయింది. ఈ నేపథ్యంలో శేఖర్ కమ్ముల – నారాయణ్ దాస్ కె నారంగ్ – పుస్కర్ రామ్ మోహన్ రావులతో కలిసి పనిచేస్తున్నందుకు ఎగ్జైటింగ్ గా ఉందని హీరో ధనుష్ అన్నారు. "నేను ఆరాధించే దర్శకులలో ఒకరైన శేఖర్ కమ్ముల సార్ తో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ త్రిభాషా చిత్రం కోసం ఎస్వీసీఎల్ఎల్పీ బ్యానర్ లో నారాయణ దాస్ నారంగ్ మరియు రామ్మోహన్ రావుతో చేతులు కలపడానికి సంతోషిస్తున్నాను. దీని కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను" అని ధనుష్ ట్వీట్ చేశాడు.కాగా ధనుష్ తెలుగులో నటిస్తున్న తొలి స్ట్రెయిట్ మూవీ ఇదే కావడం విశేషం. ప్రతిష్టాత్మకంగా తెరకెక్కనున్న ఈ చిత్రం కోసం వివిధ భాషలకు సంబంధించిన బిగ్ స్టార్స్ మరియు అత్యున్నత సాంకేతిక బృందంతో మేకర్స్ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఈ ఏడాది ఎప్పుడైనా సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన ఇతర వివరాలు తరువాత వెల్లడించబడతాయి.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989